ANDHRA JYOTI, Vijayawada Regd No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 9 : సంచిక 136 విజయవాడ, నవంబరు 18. 1968 సోమవారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఒక్కపైసా	పోస్టు ద్వారా ఒక్కపైసా
ఒక మాసానికి	3 75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30 00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పోస్టు నెం 334 విజయవాడ-2

అన్నదాత

వ్యవసాయదారుల సచిత్ర మాసపత్రిక ఏడాదికి రు. 12 లు. పోస్టేజి ఉచితం నవంబర్ 30 లోగా చందాదారులుగా చేరేవారికి అందమైన '69 పాకెట్ డైరీ!

అన్నదాత

4-1-839, అబిడ్ సెంటర్, హైదరాబాద్ - 1

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు త్వరలో ప్రతిపాదనలు

అయితే వచ్చే శాసనసభ సమావేశాలు ముగిసేలోపున జరగదని ముఖ్యమంత్రి వివరణ

కొత్తగా నియమించే మంత్రుల పేర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 17—

రాష్ట్ర మంత్రివర్గంలో కొత్త వారిని చేర్చుకొనే అవకాశం వున్నప్పటికి అది ఈ నెల 23 న ప్రారంభం కానున్న శాసన సభ సమావేశం పూర్తి అయ్యేలోగా మాత్రం కార్య రూపం ధరించబోదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ స్పష్టపరచారు.

మంత్రివర్గం విస్తరణ గురించి మళ్ళీ ఊహాగానాలు బయలుదేరినందున విషయం ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా "అది అలా దనలో వుండిపోదా? కాదంటానికి వీలులేదు వెంటనే అవునంటానికి వీలులేదు" అని అంటూ ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వారు.

ఇది ఎప్పటి సమాధానం గిదా. అయినా శాసనసభ సమావేశాలు పూర్తి కావాలా అని ఒక విలేకరి వ్యాఖ్యానించగా "అవును. అదంతా రెండు వారాల సమావేశాలు. ఈ సభలు ముగియడానికి ముందు మాత్రం ఏమీలేదు'' అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుత మంత్రివర్గ నిర్మాణం జరిగిన నాటినుంచి ప్రతిసారి శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు జరుగుతూనే వున్నాయి.

"పేర్లు అలా వుండంది, ఎవరైనా ఏమైనా అలోచన మాత్రం వుంది" అని ముఖ్యమంత్రి నేడు వివరించారు.

కేరళలో యూనివర్శిటీ విద్యకు నాలుగు శాతం యువకులు మాత్రమే హాజరవుతున్నట్లు కేరళ యూనివర్శిటీ ప్రొఫెసర్ శామ్యూల్ మత్తాయ్ చెప్పినట్లు ఆలెప్పి వార్త.

ప్రధానికి మైసూరు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

బెంగుళూరు, నవంబర్ 17— శ్రీమతి ఇందిరాగాంధి 51 వ జన్మదినోత్సవ సందర్భంగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ శుభాకాంక్షలందజేశారు.

శ్రీమతి గాంధికి ఆయన ఒక లేఖ వ్రాస్తూ అంతర్జాతీయంగా ఇండియా ఖ్యాతిని ఇనుమడింప చేయడానికి కావలిసిన కృషిని ప్రస్తుతించారు.

"మీ సమర్థవంతమైన నాయకత్వం క్రింద ఇండియా పెక్కు రంగాలలో మునుముందుకు పోతున్నది. వ్యవసాయ, పారిశ్రామిక, సాంఘిక రంగాలలో పెక్కు పేజీయాలను సాధించింది'' అని ఆయన ప్రధానిని అభినందించారు.

కాంగ్రెసు పార్టీనుంచి పంజాబ్ అసెంబ్లీ మాజీస్పీకర్ రాజీనామా

చండీఘర్, నవంబర్ 17— పంజాబ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ హరబన్స్‌లాల్ మొన్న కాంగ్రెసులో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు సమర్పించిన రాజీనామా లేఖలో తనవంటి వారు కాంగ్రెసులో వుండలేని స్థాయికి పంజాబ్ కాంగ్రెసు వ్యవహారాలు దిగజారిన తని పేర్కొన్నారు.

ఇండో-సోవియెట్ నౌకా వాణిజ్య సమస్యలు

మాస్కోలో చర్చలకై ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ పయనం

న్యూఢిల్లీ నవంబర్ 17— కేంద్ర ప్రభుత్వం రవాణా, నౌకా వాణిజ్యశాఖ ఉప మంత్రి శ్రీ భక్తదర్శన్ నేడు ఇక్కడినుంచి బయలుదేరి మాస్కో వెళ్ళారు. ఆయన ఇండో-సోవియట్ నౌకా వాణిజ్య సమావేశంలో పాల్గొనగల భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. ఆయన విషయంలో ఆరు రోజులు వుంటారు.

ఇండో - సోవియెట్ మార్గాలమధ్య సమస్యల నిష్పత్తిని సాధించడానికి, 1969 లో నౌకల రవాణా ప్రమాణాన్ని నిర్ణయించడానికి సంబంధించిన సమస్యలపై ఉభయ దేశాల మధ్య ప్రధానంగా చర్చలు జరుగుతాయి. నౌకా వాణిజ్య, రవాణా మంత్రిత్వ శాఖాధికారులు ఇదివరకే రష్యా వెళ్ళారు.

ఈ చర్చలు ముగిసిన తర్వాత నౌకా వాణిజ్యం ఒప్పందంపై మంత్రి సంతకం చేస్తారు

బిలాస్‌పూర్ సమీపంలో ట్రక్కు ప్రమాదం

ఆరుగురికి గాయాలు

బిలాస్‌పూర్, మధ్యప్రదేశ్, నవంబరు 17— అగ్నేయ రైల్వేలో బిలాస్‌పూర్-రాయపూర్ సెక్షన్‌లో యిక్కడ ఏడు మైళ్ళ దూరంలో ట్రక్కు ఒకటి రైల్వే ఇంజన్‌కు విన్న గ్రుద్దు కోవడం మూలంగా ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. అందులో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. ట్రక్కు పూర్తిగా ధ్వంసమైంది.

ఒరిస్సా తుపాను బాధితులకు సహాయం

ప్రధాని శ్రీమతి గాంధి హామీ

కటక్, నవంబర్ 17— ఒరిస్సా తుపాను సహాయ చర్యలు పిమిత్తం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తోడ్పడుతుందని ప్రధాని ఇందిరా గాంధి వాగ్దానం చేశారు.

ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులికి ప్రధాని ఒక లేఖలో ప్రధాని తుపాను దాధిత ప్రాంతాలలో పర్యటించడానికి తాను తీవ్రాసక్తితో వున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల అల్లర్ల మూలంగా గ్యాన్‌పూర్‌లో ప్రభుత్వ కళాశాల మూసివేత

బనారస్, నవంబర్ 17— ఇక్కడకు 30 మైళ్ళ దూరంలోవున్న గ్యాన్‌పూర్‌లోని కాశీనరేష్ ప్రభుత్వ కళాశాలను విద్యార్థుల అల్లర్ల ఫలితంగా విన్న నిరవధికంగా మూసివేశారు.

విద్యార్థులు విన్న డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ ఇంటిపై దాడిచేసి, జైలు ఆవరణపై రాళ్ళు రువ్వారు.

కొన్ని రోజుంక్రితం ఒక పోలీసు అధికారికి, ఒక విద్యార్థికి మధ్య జరిగిన కొట్లాట విద్యార్థుల అల్లర్లకు కారణమని తెలుస్తున్నది.

చెరకు ధర సమస్య

"టన్ను చెరకుకు రు. 100 చెల్లించాలి"

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటన

పరిస్థితి విషయంలో ప్రతిష్టంభన కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 17—

చెరకు ధరపై ప్రభుత్వం నిర్ణయాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు పునరుద్ఘాటిస్తూ మిల్లు యజమానులు టన్నుకు వంద రూపాయలు చెల్లించాలని అన్నారు.

చెరకుధరపై ప్రయివేటురంగం మిల్లులకు, రైతులకు ఏర్పడిన ప్రతిష్టంభన దృష్ట్యా వందకోట్ల రూపాయల విలువగల చెరకు ఆడించేవి ప్రారంభం కాకుండా నిలిచిపోయింది.

బెల్లం ధర పడిపోవడం కూడా సమస్యను మరింత కిష్టం చేసింది

దక్షిణ భారత పంచదార మిల్లుల అసోసియేషన్ ఆంధ్రశాఖ సభ్యుల సమావేశం విన్న విజయవాడలో జరిగింది. తాము టన్నుకు 80 రూపాయలకు మించి ధర చెల్లించజాలమని, అదే రైతులకు పెద్ద మినహాయింపు అని వారు నిర్ణయించారు.

పంచదార ఫ్యాక్టరీల యజమానుల వాదనలను ముఖ్యమంత్రికి వివరించడానికి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఈమేరకు ఇంటర్వ్యూ కావాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నుంచి సమాధానం కోసం ఆయన ఎదురు చూస్తున్నారు.

టన్నుకు వంద రూపాయలు చెల్లించవిదే చెరకు సప్లయి చేయరాదని రైతులు నిర్ణయం గైకొన్నారు. వారికి ప్రభుత్వ వైఖరి మరింత ప్రోత్సాహం ధైర్యం యిచ్చింది.

కడచిన సంవత్సరం రైతులకు టన్నుకు 110 రూపాయలు గిట్టుబాట్లు అయింది.

ఈసంవత్సరం అదనంగా కొన్నివందల ఎకరాలలో చెరకు పండించడంలో రైతులు చెరకును సప్లయి చేయగలరనే ఆశాభావంతో మిల్లు యాజమానులున్నారు,

ఇంతలోనే బెల్లం ధర పడిపోయింది. ఈ పర్య పంచదార మిల్లు యజమానులు, బెల్లం ఉత్పత్తిదారులు కలిసి చేసినట్టు చెరకు రైతుల సంఘం ఆరోపించింది. ప్రభుత్వం అనుమతించితే రిజిష్టరుకాని చెరకు రైతులు టన్ను 80 రూపాయలకు సప్లయి చేయడానికి సంసిద్ధతను వ్యక్తపరచారు.

చెరకు ధరను నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అట్టి హక్కు రాజ్యాంగ రీత్యా కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే వున్నదని పంచదార వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ.వి. కోటేశ్వరరావు ఇటీవల ఒకప్రకటనలో అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పంచదార వినియోగదారుల ప్రయోజనాలకు భిన్నమైనదని కూడా ఆయన ఆరోపించారు.

పంచదార యజమానులు విన్న విజయవాడలో ఆదేశించిన తీర్మానం విషయం ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా "అది దురదృష్టకరం అని భావిస్తున్నాను'' అని అన్నారు.

"చెరకు రైతులలో వున్న సంబంధాలు మరింతగా బెడిసిపోయేందుకు యజమానులు అవకాశం యివ్వడం సముచితం కాదు అని కూడా అన్నారు.

ప్రస్తుతం పంచదార ధర 320 రూపాయలని, కొద్దిగా పడిపోయినప్పటికి మిల్లులకు నష్టం రాదని ఆయన అన్నారు.

నేడే శ్రీ పై. రామచంద్రరావుకు హైదరాబాద్‌లో సన్మానం

హైదరాబాద్, నవంబర్ 17— ప్రముఖ హార్మోనిస్టు శ్రీ ఎల్లాప్రగడ రామచంద్ర రావుకు 18వ తేదీ సాయంత్రం ఆరింటికి సారస్వత పరిషత్ ఆడిటోరియంలో సన్మానం జరపడానికి సంగీతాభిమానులు నిశ్చయించారు.

ఇంఫాల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

ఇంఫాల్, నవంబర్ 17— మణిపూర్‌కు రాష్ట్రప్రతిపత్తి ఇవ్వడానికి శ్రీమతి ఇందిరా గాంధి విరాకరించినందుకు అసంతృప్తి సూచకంగా ఇక్కడి మూడు వేల మంది విద్యార్థులు ఇందిరా మునిసిపల్ పార్కు బోర్డులను తొలగించడానికి ప్రయత్నించారు.

ఇందిరా గాంధి పేరుతో వున్న బోర్డును తొలగించి విద్యార్థులు సాహిద్ (మృతి వీరుల) పార్కు అన్న పేరును పెట్టారు.

వీధులవెంట తిరిగి కొన్ని దుకాణాలలో వున్న ఇందిరా గాంధి చిత్రపటాలను పగులగొట్టారు.

ఫక్తూన్‌లపై పాకిస్తాన్ పోలీసుల అఘాయిత్యం

న్యూఢిల్లీ, నవంబర్ 17 — పాకిస్తాన్ దళాలు ఖాన్ అబ్దుల్ ఖాన్ అనే ఒక ఫక్తూన్ నాయకుని కుటుంబ సభ్యులందర్ని అరెస్టు చేసి వారి ఇంటిని దోచుకున్నట్టు కాబూల్ రేడియో ప్రకటించింది.

తమ హక్కుల కోసం పోరాడుతున్న ఫక్తూన్లకు వ్యతిరేకంగా పాకిస్తాన్ పోలీసులు కొత్త విధానాలను అనుసరిస్తున్నారు, ఒక ఇరిగేషన్ కాలువ ప్రవాహాన్ని మళ్ళించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. దానికి ప్రతిగా ఫక్తూన్‌లు ఒక టన్నెల్‌పై దాడిచేసి దానిని నాశనం చేశారు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక

స్వతంత్రపార్టీ అభ్యర్థిని డి. ఎం. కె. బలపరుస్తుందని శ్రీ అన్నాదురై ప్రకటన

మద్రాసు, నవంబర్ 17— నాగర్‌కోయిల్ నియోజకవర్గం నుంచి లోకసభకు జరుగనున్న ఉప ఎన్నికలలో ద్రవిడమున్నేట్రకజం స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపరుస్తుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై వెల్లడించారు.

గత సాధారణ ఎన్నికలలోను ముందు జరిగిన ఎన్నికల ఒప్పందం ప్రకారం నాగర్‌కోయిల్ నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ పోటీ చేయవలసి వున్నది. కనుక మేము స్వతంత్ర పార్టీ అభ్యర్థిని బలపరుస్తాం'' అని ముఖ్యమంత్రి పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఇండియా అభివృద్ధి పథకాలకు సహాయం

ప్రపంచబ్యాంకి అధ్యక్షులు మెక్‌నమారా హామీ

ప్రగతి సాధనపట్ల ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 17—

ఇండియా తన అభివృద్ధి సమస్యలను తనకు ఇష్టమైన పద్ధతులపై పరిష్కరించుకొనడానికి తోడ్పడడంలో ప్రపంచబ్యాంకి ఇప్పటివలె భవిష్యత్తులో కూడా శ్రద్ధాసక్తులు వహించగలదని నేడు బ్యాంకి అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ మెక్‌నమారా హామీ నిచ్చారు.

ఇండియాలో ఏడు రోజులపాటు అధికార హోదాలో పర్యటించే నిమిత్తం ఇక్కడికి రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకి సమేతంగా వివిధ అభివృద్ధి సహాయ సంస్థలు "భారత ఉపఖండంలో పరీక్షను ఎదుర్కొంటున్నవని శ్రీ మెక్‌నమారా అభిప్రాయపడ్డారు.

ఇండియా అభివృద్ధి పథంలో పురోగమించలేకపోతే, ప్రపంచాభివృద్ధి ప్రణాళికలు ఎక్కడా విజయవంతం కాజాలవని ఆయన అన్నారు.

ప్రపంచం బ్యాంకి అధ్యక్షునికి పాలం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

ఆయనకు స్వాగతం చెప్పడానికి ఉపప్రధాని శ్రీ మురార్జి దేశాయ్‌తోపాటు పెక్కుమంది ప్రముఖులు హాజరైనారు.

కడచిన 15 సంవత్సరాలలో ఎన్నో చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికి ఇండియా మహత్తర పురోభివృద్ధిని సాధించిందని శ్రీ మెక్‌నమారా ప్రశంసించారు.

పరిస్థితి ఆశాజనకమని, ఏమాత్రం నిరాశావహం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇండియా అభివృద్ధి సమస్యలలో అవగాహనకు వున్న పెక్కింటి పరిశీలనకు తాను వచ్చినట్టు శ్రీ మెక్‌నమారా తెలిపారు.

తన సమస్యలను పరిష్కరించుకొనడంలో ఇండియాకు తోడ్పడడానికి, భవిష్యత్తులో ఇండియాకు, ప్రపంచ బ్యాంకికి మధ్య భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి అనుసరించవలసిన మార్గాలను అన్వేషించడానికి తన రాక దోహదం కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దేశ సరిహద్దుల రక్షణకు కట్టుదిట్టంగా చర్యలు

గవర్నర్ల సమావేశంలో రక్షణమంత్రి హామీ

యూనివర్శిటీ వ్యవహారాలలో ఛాన్సలర్‌గా గవర్నర్ మంత్రివర్గం సలహాను పాటించే విషయమై మీమాంస

న్యూఢిల్లీ, నవంబర్ 16—

అంతర్జాతీయ పరిస్థితిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమీక్షించిన పిదప, రెండురోజులుగా జరుగుతున్న గవర్నర్ల సమావేశం నేడు సమాప్తమయింది.

దేశ సరిహద్దుల పరిరక్షణకు గైకొన్న వివిధ చర్యలనుగురించి రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

ఉత్తర వియత్నాంలో బాంబుల దాడి విరమణ, దళల వారీగా వియత్నాంలో శాంతి స్థాపనకు దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని శ్రీమతి ఇందిరా గాంధి తమ ప్రసంగంలో వ్యక్తం చేశారు.

దేశ భద్రతకు ఎటి ప్రమాదం వాటిల్లినా, దానిని ఎదుర్కొనడానికి దేశం పూర్తిగా సంసిద్ధంగా వున్నాదని రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఉద్ఘాటించారు.

అంతకు ముందుగా, ఆర్థిక పరిస్థితిపై తిరిగి ప్రారంభమైన చర్చలో పాల్గొన్న గవర్నర్లు, ధరలు అదుపు చేయవలసిన అవశ్యకతను నొక్కి చెప్పారు. ఆర్థిక పరిస్థితిపై చర్చను ఉపప్రధాని శ్రీ మురార్జి దేశాయ్ ప్రారంభించారు.

ధరలను అదుపు చేసే విషయంలో రాష్ట్రాలు ప్రముఖ పాత్ర వహించవలసి వున్నదని శ్రీ మురార్జీ దేశాయ్ ఉద్ఘాటించారు.

పంచవర్షాభివృద్ధి హెచ్చింపు ఆహార ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ధరల స్థిరీకరించ వచ్చునని ఆయన చెప్పారు.

తమ రాష్ట్రాలలో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్న విషయాన్ని గవర్నర్లు ప్రస్తావించారు.

ఉద్యోగుల కరవు భత్యం హెచ్చింపు ప్రతి సంవత్సరం కొనసాగడం వల్ల రాష్ట్రాలపై అదనపు భారం పడిందని, ఫలితంగా వనరుల కొరత ఏర్పడినదని గవర్నర్లు వివరించారు.

అంతర్రాష్ట్ర పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ, ప్రపంచంలోని అన్ని దేశాలతో ఇండియా స్నేహ సంబంధాలను పెంపొందించుకొన్నదని చెప్పారు. ఇండియా అవలంబిస్తున్న శాంతి, స్నేహశీల సిద్ధాంతాలు అన్ని దేశాల ప్రశంసను సంపాదాయని ఆమె వివరించారు.

లాటిన్ అమెరికన్ దేశాలలో తమ పర్యటన విషయంపై ప్రస్తావించి, ఇండియాకు, దక్షిణ అమెరికా దేశాలకు మధ్య సన్నిహిత సాంస్కృతిక సంబంధాలు పటిష్టంగా వుండడం తమను ఆశ్చర్య చకితులిగావించినట్టు ప్రధాని చెప్పారు.

రాష్ట్రాలలో గాంధీ శతజయంతి కార్యక్రమాలను గురించి గవర్నర్లు చర్చించారు.

ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం సమకూర్చడం, హరిజన సంక్షేమం, ఆదివాసి సమైక్యత వంటి కొద్ది అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలన్న అభిప్రాయాన్ని గవర్నర్లు వ్యక్తంచేశారు.

సమావేశం ముగిసేముందు, చాన్సలర్‌గా గవర్నర్ల పాత్ర పరిశీలనకు వచ్చింది.

చాన్సలర్లు కూడా అయిన రాష్ట్ర గవర్నర్లు యూనివర్శిటీ వ్యవహారాలలో మంత్రివర్గం సలహా మేరకు వ్యవహరించాలా అన్న సమస్యను చర్చించారు.

ప్రభుత్వం సలహాకు ఛాన్సలర్ అయిన గవర్నరు కట్టుబడి వుండనవసరం లేదన్న అభిప్రాయాన్ని అటార్నీ జనరల్ వ్యక్తం చేశారు. అందువల్ల ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని సమావేశంలో నిర్ణయించారు.

పరిశ్రమల స్థాపనలో వ్యక్తులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు

గుంటూరు సభలో ముఖ్యమంత్రి హామీ

అన్నసత్రం శతవార్షికోత్సవాలలో 'లైబ్రరీహాలుకు' ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, నవంబర్ 17—

ధనికులు పరిశ్రమల సంస్థాపనకు ఉత్సాహంతో ముందుకు వస్తే ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలను అందజేయగలదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ వాగ్దానం చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గుంటూరు అన్నసత్రం శత వార్షికోత్సవాల సందర్భంలో లైబ్రరీ హాలుకు ప్రారంభోత్సవం చేస్తూ వ్యాసారంతోపాటు పారిశ్రామికంగా కూడా మన దృష్టిని కేంద్రీకరించాలని ఉద్బోధించారు.

గుంటూరు అన్నసత్రం శత వార్షికోత్సవాలు ఈ రోజు ఉదయం ప్రారంభమైనాయి. శాసన సభ్యులు, మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య ఆతిథ్యపు ఎతాకావిష్కరణ గావించారు. కమిటీ వైస్ ప్రెసిడెంటు శ్రీ బి. హనుమంతరావు స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ సద్దినుడు రనం తన అధ్యక్షోపన్యాసంలో "గత రెండు మూడు సంవత్సరాల నుంచి మధ్యతరగతి పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన అభివృద్ధిని సాధిస్తున్నది. మనరాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నది కనుక అన్య రాష్ట్రాలనుంచి కొన్ని పరిశ్రమలు వచ్చే సూచనలున్నాయి. కుటీర పరిశ్రమలకు ఇంకా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల"ని సూచించారు.

కార్యదర్శి శ్రీ తెల్లాకుల ఆలయ్య నివేదికను సమర్పిస్తూ ''కుల, మత వివక్షత లేకుండా అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులున్నారని, తొందరియైదు శాతం ఉత్తీర్ణులవుతున్నారని, వచ్చే విద్యాసంవత్సరంలో గుంటూరులో మరొక కళాశాలను నెలకొల్పు సంకల్పించామని" తెలియచేశారు, విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి తన నివేదికను సమర్పిస్తూ, తమ విద్యాభివృద్ధికి దోహదంచేస్తున్న సంస్థకు, వదాన్యశేఖరులకు కృతజ్ఞతను తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి "శతజయంతి హాల్" పేరుతో నిర్మించిన లైబ్రరీ హాలుకు ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు:

"బాగా కష్టపడి, నిస్వార్థంగా సేవ చేసే వారు గ్రామానికి ఇద్దరుంటే దేశం బాగుపడుతుంది. శ్రీ ఆలయ్య చాలా సమర్థులు. ప్రతి కార్యాన్ని దాక్షిణ్యంగా నిర్వహిస్తారు, అనుభవానికి మించిన చదువులేదు, అన్ని వర్గాలకు ప్రవేశం ఏర్పరచి కలసి మెలసి వుండే మనోభావాన్ని పెంపొందించుకొనే అవకాశం కల్పించడం ముదావహం. వారి వారి శక్తి సామర్థ్యాలపై భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. విద్యార్థులుసంఘంలోస్వశక్తిపై నిలువగలనన్న విశ్వాసాన్ని సంపాదించుకొంటే క్రమశిక్షణ, విద్య వస్తుంది, ప్రభుత్వంగాని, ఏ సంస్థకాని స్థిమితంగా లేనిదే అభివృద్ధిని సాధింపలేవు.

ఉత్పత్తిని పెంచే సాధనలు పరిశీలించకపోతే ఆర్థిక స్థోమత కలుగదు. వ్యాపారంతోపాటు పారిశ్రామికంగా మన దృష్టిని కేంద్రీకరించాలి. గత చరిత్రను పరిశీలిస్తే వ్యాపారరంగంలో ఆంధ్రులు ఎంతో ప్రఖ్యాతిని పొందారు. ప్రభుత్వం లాభాలను సంపాదించే సంస్థ కాదు. కలవారుముందుకు వచ్చి ఆ యా ప్రాంతాలలోఉన్న అవకాశాలనుబట్టి ఉత్పత్తిని పెంచే సంస్థలను నెలకొల్పడానికి ముందుకువచ్చే ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తుంది. ఎన్ని చేసినా సంఘానికి కొద్దో గొప్పో ఉపయోగపడినా సదే సంతృప్తి లేకపోతేఅతనిజీవితం నిరర్థకం, నిష్ప్రయోజనం. సంఘానికి దక్కని కదరికను ఇచ్చి పురోభివృద్ధికి తోడ్పడాలి.''

శ్రీ చేబ్రోలు హనుమయ్య శ్రీ తెల్లాకుల ఆలయ్య శక్తి సామర్థ్యాలను, గుణగణాలను, పరిపాలా దక్షతనుప్రశంసించారు.

జిలా పరిషత్ చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు అన్నసత్రం పాదనీడను ఆవిష్కరించారు. శ్రీ మాధవ పెద్ది రాధాకృష్ణమూర్తి వందన సమర్పణం గావించారు.

సావరిన్ క్లబ్ సేవలకు ముఖ్యమంత్రి ప్రశంస

ఈ రోజు ఉదయం సావరిన్ క్లబ్బులో మహాత్మా గాంధి శత జయంత్యుత్సవం జరిగింది. క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. హనుమంతరావు స్వాగతం చెప్పారు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ "గాంధీజీ పద్ధతులను ప్రపంచం బాగా అవగాహనం చేసికోలేదు, పునః పరి

(మిగతా 4 వ పేజీలో)

లలిత కళలకు విశ్వవిద్యాలయాలు

ఉత్తరాదిలో ఒకటి, దక్షిణాదిలో మరొకటి నెలకొల్పాలని ప్రొఫెసర్ సాంబమూర్తి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 17 — లలిత కళలకు దేశంలో ఉత్తరాదిన ఒకటి, దక్షిణాదిన ఒక యూనివర్శిటీని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకొనాలని ప్రముఖ సంగీత శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి. సాంబమూర్తి ఒక సలహా ఇచ్చారు.

ఆయన ఇక్కడ ఆలిండియా జానపద సంగీత వాద్యాల గోష్ఠిలో మాట్లాడుతూ అలా అన్నారు,

సంగీత నాటక అకాడమీ శుక్రవారం నాడు ప్రారంభించబడిన గ్రామీణ వాద్య పరికరాల ప్రదర్శన సందర్భంగా ఈ గోష్ఠి ఏర్పాటు చేయబడింది.

ఢిల్లీలోని సంగీత, నాటక అకాడమీ ఉత్తరాదిలో లలితకళల యూనివర్శిటీకి కేంద్రంగా వుండవచ్చునని ప్రొఫెసర్ సాంబమూర్తి అన్నారు

ప్రపంచంలో రెల్లా వివిధరైన వాద్యాలు అయిదు వందలకుపైగా ఇండియాలో వున్నాయని ఆయన చెప్పారు.

1968 నవంబర్ 18 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక బహుళ త్రయోదశి
త్రయోదశి రా॥ 8 25 చిత్త : సా॥ 4 44
వర్జ్యం : రా॥ 9 46 నుంచి 11_12 వరకు

1968 నవంబర్ 19 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక బహుళ చతుర్దశి
చతుర్దశి : సా॥ 5 09 స్వాతి : సా॥ 2_17
వర్జ్యం : రా॥ 8_13 నుంచి 9_38 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నిర్దిష్ట కార్యక్రమం

గాంధీజీకి ప్రియమైన కార్యక్రమాలనేకం వున్నాయి హరిజనోద్ధరణ, గ్రామ స్వరాజ్యం, స్వదేశీ ఉద్యమం, మద్యనిషేధం మొదలైన వాటిని ఎన్నిటినైనా ఇందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

ఇది గాంధీజీ శత జయంతి సంవత్సరం. ఈ సంవత్సరం పొడుగున గాంధీజీ జయంతి ఉత్సవాలు జరుగుతూనే వుంటాయి ఉత్సవాలు, సభలు, గోష్ఠులు, విగ్రహావిష్కరణలు, స్తూప నిర్మాణాలు వంటి వాటిపై చాలా సమయం, ధనం కూడా వెచ్చించడం జరుగుతుంది. వీటికి బొత్తిగా విలువలేదనలేము గాని, వాటికంటె ముఖ్యంగా ప్రజోపయోగకరంగా జరగవలసిన కార్యక్రమాలెన్నో వున్నాయి. వాటిని నిర్వర్తించడం కంటె గాంధీజీ పవిత్ర స్మృతికి భారతజాతి అర్పించగల శ్రద్ధాంజలి మరొకటి వుండదు.

ఇటీవల గోవాలో సమావేశమైన ఎ ఐ. సి సి. గాంధీజీ శత జయంతి సందర్భంలో చేయవలసిన కార్యక్రమాన్ని చర్చించి కొన్ని నిర్ణయాలకు వచ్చింది. మొన్న న్యూఢిల్లీలో సమావేశమైన గవర్నర్లు కూడా ఈ విషయం చర్చించారు. గాంధీజీకి ప్రియతమమైన కార్యక్రమాలనేకం వుండగా, అన్నిటిని చేపట్టి దేన్నీ నిర్వహించలేకపోవడం కంటె ఏవో కొన్నిటిపై దృష్టిని, శక్తియుక్తులను కేంద్రీకరించడం మంచిదనే అభిప్రాయానికి వారు వచ్చారు. ఇది సముచితమైన నిర్ణయమే.

గవర్నర్ల సమావేశం పేర్కొన్న అంశాలలో ప్రతి గ్రామానికి మంచినీటి సదుపాయం కల్పించడం, హరిజన శ్రేయోభివృద్ధి, జాతీయ సమైక్యం వంటివి వున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై ఒక్క సంవత్సరాల తర్వాత కూడా దేశంలో అనేక ప్రాంతాలలో గ్రామాలకు మంచినీటి సదుపాయం లేకపోవడం కంటె చింతించదగిన విషయం మరి లేదు. ముఖ్యంగా ఇటీవలి అనావృష్టితో ఈ సమస్య తీవ్రత అందరి దృష్టికి వచ్చింది. దీని విషయమై ఇంత కాలంగా ధర్మోపన్యాసాలివ్వడం తప్ప జరిగిన కృషి దాదాపు శూన్యం.

ఇంతేకాదు. గాంధీజీ గ్రామాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చారు. భారతీయాత్మ భారతీయ గ్రామాలలోనే వున్నదని ఆయన విశ్వాసం. ఆ గ్రామాల సముద్ధరణ జరిగితేగాని భారత జాతి సముద్ధరణ జరిగినట్టుకాదు. కాని, మన ప్రణాళికలలో ఈ విషయానికి చాల తక్కువ ప్రాధాన్యమివ్వడం జరిగింది. ప్రణాళికా కర్తల దృష్టిలో ఎంత సేపు పట్టణాలు, పరిశ్రమలే వుండడం మన ప్రణాళికలలోని ముఖ్యమైన లోపం. జనాభాలో అధికసంఖ్యాకులు నివసిస్తున్న లక్షలాది గ్రామాలకు మంచినీటి వసతి మాత్రమే కాదు, విద్యా, వైద్య సౌకర్యాలు, సంవత్సరం పొడుగున జీవనోపాధికి అవసరమైన లఘు పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి మొదలైన ఎన్ని సౌకర్యాలనో కల్పించవలసివుంది. 1969లో గాంధీ జయంతి నాటికి మొత్తం లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఒక లక్ష్యంగా పెట్టుకొనడం హర్షించదగిందే. ఇదేవిధంగా తక్కిన సౌకర్యాలను కల్పించడానికి అధికశ్రద్ధ వహిస్తే గాంధీజీ స్మృతిని గౌరవించినవారమవుతాము.

జాతీయ సమైక్యం గొప్ప ఆదర్శమేకాని, అది ఒక స్పష్టత, ఒక ఆకృతి లేని ఆదర్శం. జాతీయ సమైక్య సంఘాలను ఎక్కడికక్కడ స్థాపించి సభలు, ఉపన్యాసాలు జరిపినంత మాత్రాన జాతీయ సమైక్యం ఊడిపడదు. గ్రామ సముద్ధరణవంటి నిర్దిష్ట కార్యక్రమాలను అమలు జరిపినప్పుడే అది సిద్ధిస్తుంది.

పాడిపంటలు

పొట్టి ఆముదం విత్తులనుంచి పుట్టెడు ప్రయోజనాలు

'పొట్టివాడికి పుట్టెడు బుద్ధి' అన్నట్టుగా ఇపుడు పైరులలో కూడా "పొట్టి" రకాలు బయలుదేరి పుట్లుకొద్దీ దిగుబడుల నిస్తున్నాయి వంకరజొన్న, టైచుంగ్_1, బి. ఆర్_8, బి ఆర్_5 లాంటి వరి రకాలు మొత్తంమీద మూడున్నర అడుగులకంటె ఎక్కువగా పెరగకపోయినా, ఏట్ల కొంచెం కూత ఘనమన్నట్టు"గా విపరీతంగా పండుతున్నాయి. ఈ పైరుల రకాలలో ఇదో పొట్టి రకం వచ్చి చేరింది. రైతుల అదృష్ట పారిజాతగా! ఏ వృక్షమూ లేనిచోట ఆముదపువృక్షమే గొప్ప" అన్నారు పెద్దలు. అంటే ఏ మొక్కా బ్రతికి బయట పడకపోయినా, ఆముదపు మొక్క బ్రతికి బట్టకడుతుందట. ఇప్పుడు వ్యవసాయ శాస్త్రజ్ఞుల ఇలవయిందటా మనకు పొట్టి ఆముదపు మొక్క ఒకటి లభించింది.

అసలు ఆముదపు మొక్క గింజ నాటిన 250 రోజులకుగాని మనకు పంట నివ్వదు, మరి ఈపొట్టి రకం అలా కాదు, 150 రోజులలోనే మనకు పంట నిస్తుంది. పైపెచ్చు ఎక్కువ దిగుబడి నిస్తుంది. తక్కువ ఖర్చుతో విపరీతంగా కొమ్మలు, రెమ్మలు చేసి దాదాపు 10 నుంచి 20 వరకు గెలలను వేస్తుంది.

ఈ కీలకట్టులో రెండు_ మూడుసార్లు నీరు పెట్టి పండించేపక్షంలో వాలుగున్నర నెలలో ఎకరాకు దాదాపు 10 లేక 15 బస్తాలు (1000 నుంచి 1500 కిలోలు) ఆముదాలు లభిస్తాయి

కోస్తా జిల్లాలలో వరి తర్వాత పెసర, మినుము అధికంగా పండిస్తున్నారు. ఈమధ్యనే, వాలుగు

శ్రీ

రా రా వు

డబ్బు లెక్కువగా వస్తున్నాయని, మొదటిపంట వరి కోసిన తర్వాత వేడుకనగ, వత్తి, నువ్వు, వంకరజొన్న అడిగాగల పైరులను పండిస్తున్నారు. ఈవిధంగానే ఈ కొత్తరకపు పొట్టిఆముదపురకాన్ని వరి కోసిన అనంతరం డిసెంబర్_మే మాసాల మధ్య పండించి ఎకరాకు రు 1000ల వరకు నికరాదాయం పొందవచ్చు.

ఈ పొట్టి ఆముదపు రకం పేరేమిటో, దాని పుట్టుపూర్వోత్తరా లేమిటో తెలుసుకొని ఆ తర్వాత ఈ పైరును పండించి, అధిక దిగుబడిని సాధించే విధానం గురించి ఆలోచిద్దాం.

ఎన్. పి. 1_పొట్టి ఆముదం

ఇదొక మ్యుటెంటు అంటే కొన్ని రసాయనిక, లేదా వాతావరణ లేదా మనకు తెలియని వాటి ప్రభావం వల్ల మామూలుగా పెరిగి మొక్కకున్న గుణగణాదులను గాక, ప్రత్యేకమైన విశిష్టమైన గుణగణాదులను కలిగియున్నదానిని" మ్యుటెంట్" అంటారు. రేడియో ధార్మికశక్తి ద్వారా మొక్కలను, జంతువులను గురించినంతటి గుణగణాదులు గల నూతన వంశాలను వేరు శాస్త్రజ్ఞులు కనిపెడుతున్నారు. ఈ విధంగా లభించిందే ఈ "మ్యుటెంటు." గామాకిరణాలు, థర్మల్ న్యూట్రోనుల ప్రసార ప్రభావం వలన, హైద్రాబాద్_రాజేంద్రనగరులో గల భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రాలలో _ యిప్పటి వరకు అధిక దిగుబడి నిచ్చే హెచ్. పి. 6 అనే పొడుగ్గా పెరిగే 250 లకు పంటకు వచ్చే ఆముదపు రకం నుంచి సృష్టించారు. ఈ "మ్యుటెంటు ఆముదానికి" "యన్. పి. 1" అని పేరు పెట్టారు.

ఇది అంత పొడుగ్గాను పెరగదు. అంత పొట్టి కాదు. ఈ విత్తనాలనుంచి మాటికి 49 పాళ్ళబొప్పున మూనె లభిస్తుంది. ఈ కాయలు పండిన తర్వాత అంత తేలికగా పగిలి. గింజలు రాలిపోవట,అయితే: హెచ్.పి_1 గింజలకంటె. దానిని సృష్టించబడిన ఈ పొట్టిరకపు గింజలు చిన్నవిగా వుంటాయి.

హెచ్.పి. 6 రకం విత్తి 70 రోజులకు పూతకు రాగా, ఈ మ్యుటెంట్ రకం 40 రోజులకే పూతకు వస్తుంది. దాని తర్వాతలో వక్కకాండములు వాటినుంచి వక్క_రెమ్మలు అనే రకంగా పేస్తాయి, గెలలో ఎక్కువగా ఆడపూవు లుంటాయి అంతేకాకుండా గెలయావత్తూ అక్కడక్కడ మగపూవు లుంటాయి, ఇందుమూలంగా ప్రతి ఆడపూవు ఫలీకరణం పొంది గింజగా రూపొందుటకు వీలుఎడుతుంది కాని హెచ్ పి_6 రకంలో గెలలో అడుగుభాగాన మాత్రమే మగపూవు లుంటాయి అందుచేత గెల చివరనున్న ఆడపూవులు ఒక్కొక్క పూవు ఫలీకరణం చెందక వట్టిపోవుట కవకాశం వుంది.

వర్షాకాలంలో మెట్టను ఈ పొట్టి ఆముదపురకం హెచ్. పి. 6 రకంకంటే 120 రోజులకు ముందుగానే మూడు రెట్లెక్కువగా దిగుబడి నిచ్చింది. వర్షాలు సజావుగావుంటే ఒక్కొక్క ఈ పొట్టి ఆముదపు మొక్క దాదాపు 100 గ్రాముల గింజల నివ్వగలదు.

శీతకట్టునాటి, వేసవిలో నీరుకట్టి పైరుచేసినపుడు ఈ పొట్టిరకం 150 రోజులలోనే తేలికగా ఎకరాకు

పద్నాలుగు అంగుళాల పొడవు కలిగి, ఎంతో రుచికరమైన కొత్త రకం అరటి రకాన్ని సృష్టించిన శ్రీ పేరేచర్ల భాస్కరరాజు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ అపురూపమైన అరటి పండ్లకు" భాస్కర కేలా" అని పేరు పెట్టారు
ఫొటో : "రారావు"

1000 కిలోల నుంచి 1500 కిలోగ్రాముల గింజల దిగుబడి నివ్వగలదు. అయితే అవసరాన్నిబట్టి నీటి కింద సాగుచేసే ఈ పైరుకు విత్తనాలు చల్లకముందు ఎకరాకు ఎకమిపి కిలోల నత్రజని, 15 కిలోల ఫాస్ఫారిక్ యాసిడ్ యివ్వగల 40 కిలోల అమ్మోనియా, 75 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 10 కిలోల పొటాషియంసల్ఫేటు వేయుట మంచిది. అవసరమైతే పైపాటు చేసే సమయంలో మొక్కలు పూతకురాకముందు మరొకసారి ఎకరాకు అయిదారు కిలోల అమ్మోనియం సల్ఫేటు వేయవచ్చు.

వరి అనంతరం ఆముదపు పైరు

మాగాణి పొలంలో వరి కోసిన తర్వాత ఆ భూమిని అడుదల మీద కనీసం మూడుసార్లు దున్ని ఆ తర్వాత పైన వివరించినట్టుగా ఎడువులు వేసి 28 నుంచి 36 అంగుళాల ఎడంగా సాళ్ళు చేయవలసి వుండును. సాలులో 12 నుంచి 18 అంగుళాల ఎడంగా సాలు బోదె గట్టు వక్కగా ఒక్కొక్క గింజ బొప్పున నాటవలెను. ఎకరాకు మూడు నుంచి నాలుగు కిలోల గింజలు సరిపోతాయి. తగు లేమవున్నచో ఫరవాలేదు. లేని పక్షంలో బోదెలు తేలికగా తడుచునటు నీరు కట్టవలెను. అయితే బోదెలలో నీరు నిలవ వుండకుండా ఎప్పటికప్పుడు వారబోయేటట్టుగా చూడవలెను, ఇందుకుగాను సాలు బోదెం కడ్డంగా మురుగు బోదెలను ప్రతి 50 లేక 75 అడుగుల కొకటి తయారుచేయుట మంచిది

మొక్కలు అడుగున్నర రెండడుగుల ఎత్తు పెరిగే వరకు ఒకటి రెండుసార్లు గుంటకతో పైపాటు చేయవలెను, పైపాటు చేసేటపుడు మొక్కలకు దెబ్బతగలకుండా చూడవలెను

మొక్కలు బలమెక్కువయి మరీ పొడుగుగా పెరుగుతూవుంటే విత్తిన 20 నుంచి 25 రోజులకు వాటి తలలు త్రుంచిన ఎడంలో వక్క రెమ్మ లెక్కువగా చేసి, ఎక్కువ గెలలు వేయడానికి అవకాశం వుంది

నల్ల నేలలలో అయినచో నెలకొకసారి చొప్పున మొత్తం మూడుసార్లు నీటితడి పెట్టవలసివుంటుంది. ఇసుక, గరప నేలలయిన 20 రోజుల కొకసారి పెట్టాలి,

సస్యరక్షణ

ఆముదపు పైరుకు సర్వ సామాన్యంగా దాసరి పురుగు, కాయలను తొలిచే పురుగు, ఆకులను తినే గొంగళి పురుగులు పట్లి నష్టం కలుగజేస్తాయి. వీటి నివారణకు గాను 10 శాతం బి. హెచ్. సి. పొడిని చల్లవచ్చును. అలాగే 0 03 శాతం ఎండ్రిన్ లేదా 0 02 శాతం ఫోరిడాలుగాని చల్లవచ్చును. ఈ పురుగులు వర్షాకాలపు పైరు కెక్కువగా నష్టం కలగజేస్తాయి.

పైరు కోత

మొలకెత్తిన 120 రోజులకే మొదటి కోత కోయవచ్చును, ముదిరి దోరగా ఎండినగెలలను జాగ్రత్తగా త్రుంచాలి ఆ తర్వాత మరొక 15 రోజులకు రెండవ పారిగా కోయవచ్చును. నూటికి 85 పాళ్ల మేర పంట 140 రోజులలో చేతికి వస్తుంది. మిగతాది 150 నుంచి 155 రోజులలో కోయవచ్చును.

లాభం

ఎకరాకు కనీసం 1000 కిలోల(పది బస్తాలు)దిగుబడి లభించినా వేయి రూపాయల ఆదాయం వస్తుంది. ఖర్చులన్నీ కలిపి ఎకరాకు 200/ల కంటె ఎక్కువ కాదు. పెద్ద ఖర్చు. కష్టం లేకుండా నాలుగు నెలల కాలంలో ఈ పొట్టి రకం ఆముదపు పైరు పండించి వరి అనంతరం తేలికగా 800/రూ నికరాదాయం పొందవచ్చును. ఈ విత్తనములు కావలసినవారు వ్యవసాయ డిమాన్స్ట్రేటరు. గన్నవరం, కృష్ణాజిల్లా దగ్గర నుంచి గాని రీజినల్ రివర్సి స్టేషను, (I. A. R. I.) రాజేంద్రనగరు, హైదరాబాద్‌కు గాని వ్రాసి పొందవచ్చును.

ప్రత్తిసాగు రైతులకు కొన్ని సూచనలు

కృష్ణా డెల్టాలో కృష్ణ ప్రత్తి అనగానే. డెల్టా రైతాంగానికి మన ప్రత్తి అనే ప్రాంతీయ అభిమానం రేకెత్తుతుంది. ఇప్పటికే దీనికి బహుముఖ ప్రచారం ఇవ్వడంవల్ల సోదర రైతాంగానికి దీని పుట్టుపూర్వోత్తరాలు చాల మట్టుకు తెలుసు. 1964_65 లో వ్యవసాయశాఖ పరిశోధనా కేంద్రాలలో ప్రవేశపెట్టబడి, గత మూడు సంవత్సరాలుగా రైతులచే వేయబడుతున్న ఎ. సి 122 ప్రత్తికే "కృష్ణ ప్రత్తి" అని మూడు నెలల క్రిందట రాజేంద్రనగర్‌లో జరిగిన, అధిక దిగుబడి వంగడాలు (High yielding varieties) విడుదల సదస్సులో నామకరణం చేయబడింది. ఈ సదస్సులో వరి, జొన్న, మొక్కజొన్న,సజ్జప్రత్తి బదువంగడాలలో విదేశీ మేలుజాతులతో, దేశీయ రకాల సంకరజాతులుగా ప్రభుత్వ పరిశోధనా కేంద్రాల నుంచి విడుదల చేయబడి, రైతు క్షేత్రాలలో అత్యధిక ఉత్పత్తికి పేరెన్నికగన్న పైబడు పేర్లలో ప్రత్తిస్థానం ఎ. సి. 122 కి లభించడం సహజంగా వుంది. అప్పటి నుంచి ఈ ఎ. సి. 122 వంగడం "కృష్ణ ప్రత్తి"గా వాడుకలోకి వచ్చినది.

"కృష్ణ ప్రత్తి" విశిష్టత

ఈ కృష్ణప్రత్తి మేలురకానికి చెందిన పొడవింజ (Long Staple Cotton) ప్రత్తి. ఇది 1.05" అంగుళాల పింజ పొడవు కలిగి 55_60 నూలు తీయుటకెంతో అనువుగా వున్నది. దిగుబడి 34/_శాతం కంటె మించి అత్యంత మృదువుగా వుంటుంది. అందువల్ల ఈ ప్రత్తి గత పది సంవత్సరాల నుంచి కృష్ణా డెల్టాలో పరిగిణించబడుచున్న పి. 216 యఫ్ ప్రత్తి కంటె అన్ని విధాలా మేలురకంగా పరిగణింపబడిందే కాక. అధిక ఉత్పత్తి కూడ లభ్యమగుచున్నది. ఎక్కువ పండటమే గాక ముడి ప్రత్తికి పి. 216 యఫ్ కంటె కిలో 1 కి 0.25 పైసలు హెచ్చుధర లభించడంతో. పూర్తిగా కృష్ణ ప్రత్తి వేయడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు. మొదటి రెండు సంవత్సరాలలో కృష్ణ ప్రత్తి బహు కొద్దిమంది రైతులు కొద్ది విస్తీర్ణంలో మాత్రం వేయడంవల్ల పి. 216 యఫ్ ప్రత్తితో పాటే అదే ధరకు అమ్మడం జరిగింది. అందుచే నూలు మిల్లులలో కూడ

రతన :

శ్రీ చలపాని
నాగభూషణం
అధ్యక్షులు, కృష్ణాజిల్లా,
కాటన్ మార్కెటింగ్ సొసైటీ

దీని నాణ్యత ప్రత్యేకంగా పరిశీలించే అవకాశం కలుగలేదు. ఈ సీజనులో అన్ని నూలు మిల్లులవారు కృష్ణప్రత్తి ప్రత్యేకంగా కొని లేబులేటరీ పెట్టులేకాక మిల్లులో ప్రత్యక్షంగా పరిశీలించినారు. కనుక నాణ్యతనుబట్టి వచ్చే సంవత్సరం ఇంకా మంచి ధర లభించుననుటలో సందేహంలేదు. అదీకాక, పామర్రు కాటన్ మార్కెటింగు సొసైటీచే స్థాపించబడుతున్న, జిలింగ్ ప్రెస్, నిర్దిష్ట కాకపోవడంవల్ల, దూరప్రాంతాల నూలు మిల్లులవారు, రవాణా ఖర్చులు గిట్టుబాటు కాక, అత్యధిక ధరకు కొనలేకపోయారు. పామర్రు సొసైటీలోను, బయట కూడా కృష్ణప్రత్తిని పట్టి (Candy) 1 కి పి. 216 యఫ్ ప్రత్తికంటె రూ. 100/ లు హెచ్చు ధరకు కొనడం జరిగింది.

ఈ సంవత్సరం పంటతీరు: ముదురు శ్రేష్ఠత

పి 216 యఫ్. కృష్ణ. రెండు రకాల పైర్లు సాగుబడి విధానంలో తేడాలు దాదాపు లేనట్టే. కాల వ్యవధి నీటి తాళ్ళు, ఎరువు, మందులు, విషయాలలో రెండిటికి గమనించతగ్గ తేడాలు లేవు. కృష్ణ ప్రత్తి తక్కువ బలంతో చిలవలు పలవలు వేసి చెట్టు గుబురుగా పెరిగి అధిక దిగుబడి నిస్తుంది. కృష్ణ ప్రత్తి కాయ పి 216 యఫ్ కాయకంటె, కోలగాను, పెద్దదిగాను వుంటుందని వేసిన వారిలో ఎక్కువ మంది అభిప్రాయం, ఒకే రకం పరిస్థితిలో కృష్ణ ప్రత్తి పి 260 యఫ్ ప్రత్తికంటె ఎకరాకు 200 కిలోలు హెచ్చు పండుననే అభిప్రాయానికి వచ్చారు, కాని తక్కువ పండునని మాత్రం ఎవరూ చెప్పుటలేదు. డిశెంబర్ 15 లోపు వేసిన ముదురు పైరులో జనవరి మొదటి వారం తరువాతవేసిన లేత పైరులు దిగుబడిలో ప్రతి సంవత్సరం ఎక్కువ తేడా కనిపించినప్పటికీ 1967_68 సీజనులో మాత్రం ముదురు 800_1000 కిలోలు పండినప్పటికీ లేతగా జనవరిలో వేసిన పైరు మాత్రం శ్రీరామనవమి మబ్బులకు కాపు రాలిపోయి విరుద్ధాపాకారణమైనది అందుచేత డిసెంబరు10 లేక 15 లోపు వేసినప్రత్తి తప్పనిసరిగా బాగా పండుతోంది కనుక మినుములో మిశ్రమ పంటగా ప్రత్తి క్రింద వివరించిన విధంగా నూతన పద్ధతిలో వేసే డిసెంబరు మొదటి వారంలోనే ప్రత్తి పైరు వేయవచ్చు.

ప్రత్తి రేటు : మార్కెటింగు

1968 జూన్‌లో కిలో 1 కి 1.40 పైసలతో ప్రత్తి సీజను ప్రారంభమైనది. గుంటూరుజిల్లా మెట్ట ప్రాంతంలో వర్షాధారం క్రింద వేయబడిన ప్రత్తి మాత్రం ఏప్రిల్ ప్రారంభం నుంచి అదే ధరకు అమ్మబడుతూ వచ్చింది. ప్రారంభం నుంచి పి 216 యఫ్ దూదికి మాత్రం పుట్టి 1 కి రూ 1600 నుంచి ధరతో ప్రారంభమైనప్పటికీ ప్రత్తి గింజల రేటు ఎవ్వరూ ఊహించనంతగా పడిపోయి క్వింటాలు రు 41ల మాత్రమేఅమ్మడంవల్ల ముడిప్రత్తి ధర చాలా రోజులు పెరుగలేదు. జూన్ నెలాఖరులో కిలో 1 కి రు. 1.50 పైసలకు పెరిగినప్పటి నుంచి. ఆర్థిక అవసరాల వల్ల ముడిప్రత్తి ధర పెరిగే అవకాశం కనుపించుచున్నప్పటికి, చురుకుగా అమ్మడం ప్రారంభించారు. సరకు పూర్తిగా లభించేసరికి వ్యాపారస్థులు ధర కుదించడం ప్రారంభించారు. ఈ పరిస్థితులలో దూదిగింజల రేటునుబట్టి లాభంతో సమిత్తం లేకుండా, గిట్టింపు ధరకు జులై మొదటి వారంలో కిలో 1 కి 1.60 పైసలతో ప్రారంభించి పామర్రు కాటన్ మార్కెటింగ్ సొసైటీ కొనసాగడంతో మార్కెటు నిలబడింది. అధ్యక్షులకాస్తు గింజల ధర రు.41ల నుంచి క్రమేణా పెరుగుతూ సెప్టెంబరు మొదటివారం క్వింటాలు రు 70 లకు పెరగడంతోను, దూది పుట్టి 1 కి రు 1700/- లకు పెరగడంతోను, ప్రత్తి ధర కిలో 1 కి రు 1.85 పైసలకు పెరిగి, రెండు సంవత్సరాల క్రిందటి గరిష్ఠ ధర నందుకొంది. కృష్ణ ప్రత్తి కిలో 1 కి 2.05 పైసలకు కొనబడింది. కాని కొద్ది మంది మాత్రమే ఈ ధర దక్కించుకొగలిగారు.

వచ్చే సీజను : ధరల సూచన

1968_69 రాబోయే సీజనులో ఏ కోణం నుంచి చూచినా ప్రత్తిధర తగ్గేసూచన లేదు. గుజరాత్‌లో ప్రత్తి పైరు మునకవల్ల, మైసూరు వగైరా దక్షిణ దేశంలో అనావృష్టి కారణంగా దెబ్బతినుటవల్ల కాటన్ అడ్వైజరీ కమిటీ అంచనా 63 లక్షల బేళ్లు లభించడం అసంభవమని కాటన్ మిల్లుల వ్యాపారస్థుల సంఘం నిర్ణయించింది. వీరి అంచనా ప్రకారం, రాబోయే సీజనులో 57 లేక 58 లక్షల బేళ్ళను మించే అవకాశం లేదు. అదీకాక, అమెరికా, అరబ్బీ దేశాలలో పంటకూడా పుష్కలంగానే లేని కారణం వల్ల, దాదు పింజ ప్రత్తి దిగుమతి చేసుకునే అవకాశాలు సన్నగిల్లాయి. తమ అవసరాలకు కావలసినంత, ఎవరికి వారే నూలు మిల్లులు విడ్వలవిడిగా కొని నిల్వపెట్టుకొనేపక్షంలో, ధరలు యింకా పెరిగి పరిస్థితులు నివమించవచ్చునని అభిప్రాయపడుతున్నారు. అందువల్ల ప్రత్తి పంట విస్తీర్ణం పెంచుట ఎంతైనా అవసరమని ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్‌వారు ప్లానింగు కమిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖవారిని తీవ్ర కృషి సలుపవలసిందిగా కోరియున్నారు. కనుక ఎట్టి పరిస్థితులలోను రాబోయే సీజనులో ప్రత్తిధర తగ్గే సూచన లేదు. ఇట్టి పరిస్థితి రాబోయే సీజను ఇదిమిత్తంగా చెప్పాలనప్పటికి పి.216 యఫ్ప్రత్తి కిలో రు2 లకు తక్కువ లేకుండాను. కృష్ణప్రత్తి కిలో 2_25 పైసల వరకు కనీసం ధర లభించగలదని ధృఢంగా విశ్వసించవచ్చు.

కృష్ణాజిల్లా ప్రత్తి ఉత్పత్తిదార్ల సహకార సంఘం చే పామర్రు 12 యంత్రములతో కూడిన జిన్నింగ్ యూనిట్ స్థాపించి, పని ప్రారంభించబడింది.రాబోయే నెల రోజులలో ఇంకా 8 యంత్రాలను స్థాపించుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఈ 20 యంత్రాలు 8 గంటలలో 40 టన్నుల ప్రత్తిని జిన్నింగు చేయు కెపాసిటీ కలిగియున్నవి. దీనికి అనుబంధంగా 50 టన్నుల ప్రత్తి గింజలను గుల్ల చిదిపే డీ_హల్లింగు యూనిట్టున్నూ, తద్విధంగా లభించే నవ్వుల నుంచి నూనె తీసే మొదటి దపా. శుద్ధిచేసే యంత్రాంగం కూడా సిద్ధమైనది. కాటన్ బేలింగు ప్రెస్ మాత్రం చాలా భారమైన పనియగుటవల్ల గత ఆగస్టు మాసాంతంలోగా పూర్తి కావలసినప్పటికి అవివార్యమైన కారణాల వల్ల, కొంత కాలవ్యవధి జరిగి డిసెంబరు నెలాఖరుకు పూర్తిచేసే ఏర్పాట్లు చేయబడినవి. కనుక వచ్చే సీజను ప్రారంభం నుంచి వచ్చిన ప్రత్తి సకాలంలో సక్రమమైన ధరకు అమ్ముకొనుటకు క్రమబద్ధమైన మార్కెటు ఏర్పాట్లు బాగా ముందు నుంచి స్థిరంగా వున్నవి. కనుక పెట్ల దూరప్రాంతాల నూలుమిల్లులకు అమ్ముట ద్వారా, హెచ్చు ధర రాబట్టుట ద్వారాను, గింజలలో నుంచి నూనె తీసి అమ్ముటద్వారా గింజలకు మంచి ధర రాబట్టుటద్వారాను పై 9వేటు వ్యాపారస్థుల కంటె సొసైటీద్వారా హెచ్చుధర రైతులకు లభించగలదని స్పష్టంగా కనిపిస్తోంది.

షెడ్యూలు బ్యాంకులు: రైతులకు అప్పులు

రాబోయే సీజనుకు ఆంధ్ర బ్యాంకి, స్టేట్ బ్యాంకి కూడా ప్రత్తి వేయు రైతులకు ఎకరా ఒకటికి 500_600 వరకు పంట అప్పు ఇచ్చే ఏర్పాటుకుగాను, ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నారు. దీనికిగాను రైతు సొసైటీ, బ్యాంకి మధ్య ఒక ఎగ్రిమెంట్ రూపొందించి, తగిన హామీలు తీసికొని, పండిన ప్రత్తి సొసైటీద్వారా అమ్ముకోవడంద్వారాబ్యాంకి అప్పు తీర్చు ఏర్పాటు పైనరైతులకొంతరొక్కంగాను,మరికొంత క్రిమికీటక మందులకును, ఇంకొంత ఎడువుల రూపంగాను అప్పులకు ఇచ్చుటకు స్కీము తయారుచేయబడుచున్నది. ఈ ఏర్పాటు ద్వారా, రైతు నెదుర్కొనే ఆర్థిక సమస్య తీరిపోతుంది. తక్కువ ధరకు, అయిన వాడికి, తన ప్రాణావసరాల నిమిత్తం తెనమ్ముటవల్ల గత రెండు సంవత్సరాల నుంచి 25% ధర రైతు కోల్పోతున్నాడు.

ఇంతేకాక ప్రత్తి సొసైటీ గిడ్డంగులకు చేరగానే బ్యాంకి అప్పు పోగా మిగిలిన ప్రత్తి పైన 75% అడ్వాన్సు సొసైటీయిచ్చే ఏర్పాటు చేస్తున్నారు. కనుక కక్కుర్తికి అమ్ముకొనేఅవసరమే వుండదు, అయితేమార్కెట్ కమిటీ, బకమత్యంతో వ్యవహరించి సొసైటీ చేస్తున్న ఏర్పాట్లను అవగాహనచేసికొని రైతు సోదరులు దళారీ వ్యాపారులకు తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశ మివ్వరాదు.

మినుములో ప్రత్తి : క్రొత్త పద్ధతి

లోగడ నుంచి మినుములో మిశ్రమ పంటగా ప్రత్తివేసే పద్ధతి అమలులో వున్నప్పటికి, కొన్ని అవరోధాల వల్ల ఆ పద్ధతి అన్ని చోటా జయప్రదం కాలేదు. ఇప్పటి క్రొత్త పద్ధతి ద్వారా అన్ని అవరోధాలను తొలగించడమేకాకుండా ప్రత్తి, మినుము రెండు పంటలు ప్రత్యేకంగా వేసినప్పటి కంటె కూడా అధికంగా పండే అవకాశం కలదు. మినుములో ప్రత్తి మిశ్రమ పంటగా వేయునప్పుడు, దేశవాళీ మినుము కంటె తక్కువ కాలవ్యవధిలో వస్తుంది కనుక పోలిక మినుము వేయుట మంచిది,

వరికోత కాగానే అదునులో మామూలుగా మినుము జల్లినవిధమ దంతితో సాళ్ళ మధ్య 30 నుంచి 36 అంగుళముల ఎడంగా గీతలు గీయవలెను. లేదా కావాలనుకున్న ఎడంగా కాడుపట్టి. అదును చూచి బెత్తెడు లోతున పైపైన పారతో సరికించి సాళ్లు ఏర్పరచవలెను. అలాగే అడ్డం కూడా 15 అంగుళాల ఎడంగా గీతలుగీసి. గడి కలిసిన చోట ఎరువువేసి మొలక అనుమానం లేకుండా గింజలు వేలుతో నొక్కి కుండపోతనీరు పోయవలెను. అడ్డం దాళ్ళు పారతో సరకనక్కరలేదు. అపైన దున్ని వేసినప్పుడు అవలంబించే పద్ధతి ప్రకారం 20 రోజుల కొకసారి యింకా 2 దఫాలు ఎరువువేసి కుండపోత నీరు పోయవలెను. అవసరమనుకున్నప్పుడెల్లా కుండపోత నీరు పోయుటకు ముందు క్రిమికీటక నివారణ చర్యలు ముఖ్యంగా జరుపవలయును. ఇలా చేయుటవల్ల ప్రత్తి మొక్కలు మినుము కంటే వేగంగా పైకి పెరిగి ఆరోగ్యంగా వుంటాయి. ఈ పద్ధతిని డిసెంబరు 10 వ తేదీ లోపుగానే ప్రత్తి పైరు వేయవచ్చు. కనుక జనవరి 15 వ తేదీ లోపు. అనగా సంక్రాంతి లోపు కుండపోత నీరు రెండుసార్లు పోయుట పూర్తియగును. అపైన 20 రోజులకు మినుము

(మిగతా 6 వ పేజీలో)

తేనెటీగల జీవిత విశేషాలు

"పెళ్లిళ్ల పేరయ్యగా" కూలి ఈగ

గృహస్థాశ్రమ నిర్వహణా కార్యక్రమం పూర్తి అయిన తరువాత మకరందం, పుప్పొడి సేకరణలకు బయటి ప్రపంచంలోకి అడుగిడడం ద్వారా కూలిఈగ తన అంతిమ యాత్ర ప్రారంభిస్తుందని తెలుసుకున్నాం. ఇక్కడ నుంచి అది మకరందం, పుప్పొడి సేకరణలతో పాటు సూతన పాత్రను కూడా ధరిస్తుంది. మానవులకు తేనె, మైనం వంటి విలువైన వస్తువులను సేకరించి పెట్టడమేకాక. వ్యవసాయోత్పత్తిలో రైతులకు తనకు తెలియకుండానే ఎంతో తోడ్పడుతుంది. అందువలన తేనెటీగను "రైతు బాంధవుడు" అని కూడా అనవచ్చు. కావి. తన పని నిర్వహణలో కూలి ఈగ ఇప్పుడు "పెళ్ళిళ్ళ పేరయ్య" గా వ్యవహరిస్తుంది. ఈ పాత్రను ఎలా నిర్వహిస్తుందో తెలుసుకుందాం.

సామాన్యంగా ప్రతి పుష్పంలో అండాశయం, పురుష బీజాల తిత్తులు వేరువేరు భాగాలలో ఉంటాయి. కొన్ని

రాజా రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్లు

ప్రొప్రయిటర్సు

ముదుండి కొండరాజు అండ్ పెన్మెత్స సత్యనారాయణరాజు

మిరియాలగూడ (నల్లగొండజిల్లా)

ప్రారంభోత్సవం 18-11-68



అధ్యక్షులు :
శ్రీ రుద్రరాజు
రామలింగరాజుగారు
(దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు)

ప్రారంభకులు :
శ్రీ కె.విజయభాస్కర రెడ్డిగారు
[సహకార శాఖామాత్యులు]

రాజా రైస్ అండ్ గ్రౌండునట్ మిల్లు—మిర్యాలగూడ
ప్రారంభోత్సవ సమయమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
బన్సీలాల్ జమ్నాదాస్ లోయా అండ్ కో.
ధాన్యం, బియ్యం, అపరాలు బోరు వ్యాపారులు అండ్ కమీషన్ ఏజంట్సు
కందుంబారి వీధి
విజయవాడ—1
GRAMS : "BANSI"
PHONES, : OFFICE 3691
RES : 7796

శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్లచే
నూతనముగా మిరియాలగూడలో నిర్మించబడిన
"రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్"
ప్రారంభోత్సవం జయప్రదము కావాలని హృదయపూర్వకముగా
ఆకాంక్షిస్తూ అభినందనలతో
ఫోన్ : 117
పెన్మెత్స రాధాకృష్ణంరాజు
ధాన్యం బియ్యం, ఎరువుల వ్యాపారం, పాలకొల్లు [ప. గో. జిల్లా]

రాజా రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్
ప్రారంభోత్సవ శుభ సందర్భమున
శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్లకు
మా అభినందనలు ఫోన్ : 244
ఆచంట మధుసూదనరావు బ్రాంచి సెక్రటరీ.
ది జనరల్ ఎన్యూరెన్సు సొసైటీ లిమిటెడ్
పాలకొల్లు (పశ్చిమ గోదావరిజిల్లా.)

శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్ల కృషి
వ్యాపార రంగంలో శతాధికం కావాలని.
"రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు"
ప్రారంభోత్సవము విజయవంతము కావాలని ఆశిస్తూ
రుద్రరాజు జానికిరామరాజు అండ్
కనుమూరి సూర్యనారాయణరాజు
ధాన్యం, బియ్యం వ్యాపారము
పసివేటిపల్లి (రాజోలు తాలూకా) (తూర్పు గోదావరి జిల్లా)

రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్
ప్రారంభోత్సవము జయప్రదము కావాలని,
శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్ల
కృషి ద్విగుణీకృతము కావాలని మా ఆకాంక్ష
అల్లూరు సత్యనారాయణరాజు
కంట్రాక్టర్సు : వి. డబ్ల్యు. డి. (రోడ్సు అండ్ బిల్డింగ్స్)
పసివేటిపల్లి (రాజోలు తాలూకా, (తూర్పు గోదావరి జిల్లా)

తెలంగాణా ప్రజలకు
ఇతోధిక కానుకగా సమర్పించబడుతున్న
రాజా రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్లు
ప్రారంభోత్సవ శుభ సమయములో మా శుభాకాంక్షలు
అందజేస్తూయున్నాము
ఫోన్స్ : 69. 169. 132.
కోదండరామా అండ్ కో
ధాన్యం, బియ్యం ఎగుమతి వ్యాపారము.
పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా)

వ్యవసాయోత్పత్తులకు వ్యాపారావకాశాలు

సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం వందేమాతరం

ఈ అమృత వాక్కులు వాస్తవాలు కావాలని ఎందరో మహానుభావులు అవిరళ కృషి చేస్తున్నారు. మన దేశంలోని జీవనమంతటినీ పైనా ధారీ ప్రాజెక్టులు శరవేగంతో నిర్మించబడుతున్నాయి. అటు పర్వతమంతులు, ఇటు విశాల మైదానాలలోను వ్యర్థంగా ప్రవహించే కృష్ణా నదీజలాలకు సత్యం, శాంతి, అహింసా మూర్తీభవించిన బుద్ధదేవుని పాదసన్నిధిని ఆచార్య నాగార్జునుని ఆశ్రమ ప్రాంగణాన అపురూప దేవాలయమైన నాగార్జున సాగర్ డామ్ నిర్మించబడింది.

ఈ నాగార్జునసాగర్ డామ్ నుంచి కరుణారస ప్రవాహితాలైన పవిత్ర జలాలు ఎండి మీడుదారి బండబారిన బంజరులైన లక్షలాది ఎకరాల విస్తీర్ణంతో బంగారు పంటలను బళ్ళకెత్తించి కృష్ణా. గోదావరి జిల్లాల వలెనే తెలంగాణాన్ని కూడా భారతదేశ ధాన్యాగారంగా మార్చే మంచి రోజులు మన కళ్ళముందు జరిగిపోవడం మన అదృష్టం.

ప్రకృతి శక్తుల కటాక్షవీక్షణాలపై ఆధారపడి వరుణ దేవుని ప్రార్థిస్తూ వింగి వైపు చిరీక్షిస్తూ. అడ్డులుచాస్తూ కూర్చునే చెడ్డరోజులు తెలంగాణా ప్రజలకు, రైతులకు ఇక వుండవు

పప్పటి చేల మధ్య పరవళ్ళుతొక్కుతూ కాలువలు ప్రవహిస్తూ పుష్కలంగా నీటిని అందిస్తాయి.

భారత ప్రభుత్వం సోవియట్సు పద్ధతి సమాజాన్ని నిర్ణయం చేయడంవల్ల గ్రామీణ ప్రజల భవితవ్యానికి శుభం చేకూరింది. నాగార్జునసాగర్ డామ్ క్రింద సుమారు ఆరు లక్షల ఎకరాల విస్తీర్ణానికి నేత్యపు నీటివసతి ఏకదపా కలించబడింది. మన దేశ ప్రాజెక్టుల చరిత్రలోనే కాదు; ప్రపంచ ప్రాజెక్టుల చరిత్రలోనే ఇది అపూర్వం.

స్వయంగా కాయకష్టం చేసి తమ శ్రమను తాము అనుభవిస్తాడు రైతులు. స్వయంకృషే రైతుకు స్వేచ్ఛా ప్రవృత్తిని యిచ్చింది. ఎంతటి విపత్కర వ్యతిరేక వాతావరణంలోనైనా నిబ్బరించుకొని, తిరిగి తలఎత్తి నిలచి స్వయంపోషకంతో స్వయం ప్రకాశకంకాగల మహత్తర శక్తి రైతుదుంది. ఆ శక్తి అజరామరమైంది.

అహోరాత్రులు శ్రమించి తాను పండించిన పంటకు సరైన మార్కెట్టు సౌకర్యాలతోపాటు వ్యాపార అవకాశాలు కూడా కలిగినవాడు రైతుకు గిట్టుబాటు ధరలు లభించడం ద్వారా శ్రేయస్సు కలుగుతుంది. రైతు శ్రేయస్సే దేశ శ్రేయస్సు.

దేశాభివృద్ధి కృషిలో వ్యవసాయాభివృద్ధితోబాటు పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి అమోఘమైన కృషి జరుగుతోంది. మానవ మేధాయోదన, యంత్రశక్తిని ఆకళింపుచేసుకోగల సామర్థ్యం. అంతర్నిర్మాణ ప్రతిభ పెద్దగా ఉత్పాదనకు తోడ్పడుతుంది. సృజనాత్మక శ్రమకు మన సమాజంలో అవకాశాలనేకం. దానికి సమర్పణంగానే మేము తెలంగాణపు నడిబొడ్డులో మిర్యాలగూడలో ఈ నెల 18 వ తేదీ ఉదయం 11 గంటలకు "రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు" ప్రారంభించి సక్రమపద్ధతితో వ్యాపారాన్ని సాగింప సన్నద్ధులమవుతున్నాం.

మా వ్యాపారాభివృద్ధికి అటు రైతాంగం, ఇటు కొనుగోలుదార్లు సర్వవిధాలా సహృదయతతో సహకరించాలని వినయంగా ప్రార్థిస్తున్నాం.

మా ఆహ్వానాన్ని అంగీకరించి మా రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొనవలసిన గౌరవనీయులు శ్రీ ముదరాజు రామలింగరాజు (దేవాదాయ శాఖామాత్యులు) గౌ॥ శ్రీ కె. విజయభాస్కర రెడ్డి (సహకార శాఖామాత్యులు) గారలు, మరియు తదితర పెద్దలకు, మా శ్రేయోభిలాషులకు మా అభివందనలు అందజేస్తున్నాం.





ప్రొప్రయిటర్స్ :
ముదుండి కొండ్రాజు, పెన్మెత్స సత్యనారాయణరాజు

మిరియాలగూడ రైతుల ముందంజ

శ్రీలు పొంగిన జీవగడ్డయి,
పాలువారిన భాగ్యనీమై
వ్రాలినది భరత ఖండము,
భక్తి పాడర తమ్ముడా.

సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని కృషి వలితంగా గోదావరి జలాలతో వునీతమై, సస్యశ్యామలమై పాడిపంటలతో పొంగారుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు పట్టణములో చాలా కాలముగా ధాన్యము, బియ్యము, వేరుశనగ వ్యాపారము చేస్తున్న మిత్రులు శ్రీ ముదుండి కొండ్రాజు, శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజుగార్లు తమకున్న అపారమైన వ్యాపార అనుభవముతో ఇటు రైతులు, అటు కొనుగోలుదార్ల గౌరవము పొందివున్నారు.

ఆంధ్రులకు అదృష్టదీపికలైన పవిత్ర కృష్ణానదీ జలాలు విరివియోగముగా సముద్రపు చేరడం, పొలాలు బీడులువారడం దేశం తిండి కొరతతో సతమత మవడము గ్రహించిన ఆంధ్రుల ఆందోళన పరితంగా మహానాయకుడు కీ॥ శే॥ పండిత నెహ్రూ శంకుస్థాపనలో ప్రారంభమయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు లక్షలాది పార్శ్వాలకు అహోరాత్రులు కృషి చేసి ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు అనే మహా దేవాలయాన్ని మన కళ్ళఎదుట నిర్మించారు.

ప్రపంచములోని మహా అద్భుతాలలో అద్భుతమయిన ఈ ప్రాజెక్టు ఆంధ్రుల పాలిట కల్పతరువు. దేశానికి గొప్ప పెట్టుబడి.

ఏ నాగార్జునుడు కృష్ణానది ప్రాముఖ్యతను వేలాది సంవత్సరాలనాడు గుర్తించి, దాని ఒడ్డున విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడో ఆ మహనీయుని పేరుతో వెలసిన ఈ మహా దేవాలయము ప్రసాదించిన ద్రవరూపములోనున్న ఈ బంగారు జలాలుగల గంగలాడుతూ నేడు తెలంగాణా భూములకు జేరి బంగారు పంటలను పండిస్తున్నాయి. ఆంధ్రుల చిరకాలవాంఛ నెరవేరినది. ఈ బంగారు పంటలకు మార్కెటు కల్పించడంకొరకు ఎంతో శ్రమకోర్చి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చుచేసి తెలంగాణా నడిబొడ్డులో అత్యాధునికముగా ఈ "రాజారైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్"ను నిర్మించారు. తెలంగాణా రైతులు పండించిన మన ఈ బంగారు పంటలను మార్కెటింగు చేసి ఈ పరిశ్రమలో తయారైన ధాన్యనగరములైన హైదరాబాదు, సికింద్రాబాదులకు, తదితర తెలంగాణా పట్టణాలకు రేవు ముత్యాలవంటి బియ్యము ప్రవహించబోతున్నాయి.

ఈ సందర్భములో మిరియాలగూడ ప్రాంత రైతులు ఇది తమ పరిశ్రమగా ఆదరించి తమ సంపూర్ణసహకారాన్ని అందించగలరని, తెలంగాణా వినియోగదార్లు దీనిని తమపరిశ్రమగా ఆదరించగలరని ఆశిస్తాం, తర్వాతా సర్కారు. జిల్లా పరిశ్రమ దాదులను పారిశ్రామికంగా వెనుకబడివున్న తెలంగాణా ప్రాంతానికి ఆకర్షించగలరని ఆశిస్తాము. మీ అందరి సానుభూతి సహకారాలపైనే ముందుముందు ఇట్టిది మరికొన్ని పరిశ్రమలు ఏర్పడిగలవు దానితో ఈ ప్రాంతీయులకు క్రొత్తక్రొత్తి ఉద్యోగావకాశాలు కల్గడం జరగగలదు. కాబట్టి మిరియాలగూడ పట్టణ వాసులు, పరిసర ప్రాంతీయులు, యీ పరిశ్రమను తమ పరిశ్రమగా ఎంచి సంపూర్ణ సహకారము అందచేయగలరని ఆకాంక్షిస్తున్నాను.

ఈ పరిశ్రమ గౌ॥ శ్రీ రుద్రరాజు రామలింగరాజు, గౌ॥ శ్రీ కె. విజయభాస్కర రెడ్డి గార్లు తమ అమృత హస్తములతో ప్రారంభించడం ముదావహం. వారి అభీర్వదన పరిణామముగా కూడా ఈ పరిశ్రమ శాఖోపశాఖలుగా విస్తరించబడి ప్రజలకు సేవజేస్తూ "కోటిరత్నాల వీడైన" తెలంగాణాకు మరియొక రత్నంను పొదగగలదని ఆశిస్తున్నాను. ఎంతో వ్యయ ప్రయాసలకులోనై ఈ పరిశ్రమను స్థాపించిన మిత్రులు కొండరాజు సత్యనారాయణరాజు గార్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

భూపతిరాజు
రామచంద్రరాజు,
కార్యదర్శి
పశ్చిమ గోదావరి జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, తాడేపల్లిగూడెం

తెలంగాణా ప్రజలకు
ఇతోధిక కానుకగా సమర్పించబడుతున్న
రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు
ప్రారంభోత్సవ సందర్భమున మా హృదయపూర్వక అభినందనలు
ఫోన్ : 68
శ్రీ లక్ష్మీ రాజగోపాలస్వామి రైస్ అండ్ ఆయిల్‌మిల్స్
కంట్రాక్టర్సు : పెన్మెత్స నారాయణరాజు అండ్ కంపెనీ
ధాన్యం, బియ్యం మరియు ఆయిల్ వ్యాపారం
నర్సాపురం (ప. గో. జిల్లా)

మిరియాలగూడలో ఆధునికముగా నిర్మించబడిన
"రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు"
ప్రారంభోత్సవము జయప్రదమగుగాక !
శ్రీ సుదర్శనా ఆయిల్ మిల్లు
కంట్రాక్టర్స్ : పోలిశెట్టి గోవిందరావు కంపెనీ,
వేరుశనగ విత్తనములు, నూనె మరియు ఎరువుల వ్యాపారం
ఏలూరు (ప. గో. జిల్లా)

రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్
ప్రారంభోత్సవ సందర్భమున
శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్లకు
మా అభినందనలు
అల్లూరు నరసింహరాజు ఫోన్ : 4
బట్టల వ్యాపారం
నర్సాపురం (ప. గో. జిల్లా)

రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్
ప్రారంభోత్సవ శుభ సందర్భాన
మా శుభాకాంక్షలు
మన్నె సూర్యనారాయణ అండ్ కంపెనీ
ఎరువుల వ్యాపారం
డిస్ట్రిబ్యూటర్స్ : ప్యారీ కంపెనీ ఎరువులు
ఆచంట (ప. గో. జిల్లా)

రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు
ప్రారంభ సమయమున మా అభినందనలు
ఫోన్ : 72.
భాస్కర ట్రేడింగ్ కంపెనీ
జనరల్ మర్చంట్స్, కమీషను ఏజంట్సు,
పాలకొల్లు, [ప. గో. జిల్లా]

శ్రీ ముదుండి కొండ్రాజు
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్ల
కృషి ద్విగుణీకృతము కావాలని ఆకాంక్షిస్తూ
ఫోన్ : 21
చోడిశెట్టి సూర్యారావు అండ్ కో
కొబ్బరికాయ, ధాన్యం, బియ్యం, వ్యాపారం.
పాలకొల్లు. (ప. గో. జిల్లా)

"రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్"
ప్రారంభోత్సవ శుభ సందర్భాన మా శుభాకాంక్షలు
టెలిగ్రామ్సు : "బద్రు" ఫోన్ : 245
గోదావరి రైస్ మిల్లు స్టోర్సు
ఇంజనీర్సు, కంట్రాక్టర్సు అండ్ ఇంపోర్టర్సు
కాకినాడ, [తూ. గో. జిల్లా]

నాగార్జునాచార్య నగవేత మదిగో నగుమోముతో మిమ్ము నాట్యమాడించేను
శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజుగార్లు నిర్మించిన
"రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్"
ప్రారంభోత్సవం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ
ఫోన్స్ : 271. 55
శ్రీ సూర్యనారాయణ రైస్ మిల్లు
కంట్రాక్టర్సు : పెన్మెత్స సూరపరాజు అండ్
భూపతిరాజు రామచంద్రరాజు
బాయిల్డు అండ్ రా రైస్ మర్చంట్స్
పాలకొల్లు (ప. గో. జిల్లా)

మిరియాలగూడలో
'రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్'
ప్రారంభోత్సవ సందర్భమున
మా హృదయపూర్వక అభినందనలు
ఫోన్సు : 48. 84
బంగారు వెంకట మాణిక్యాలరావు
డీలర్సు
ధాన్యం, బియ్యం, వేరుశనగ, ఎరువులు వ్యాపారం
పాలకొల్లు. [ప. గో. జిల్లా]

రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు
ప్రారంభసమయమున
శ్రీ ముదుండి కొండ్రాజు, శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్లకు
మా శుభాకాంక్షలు
శ్రీ వెంకటేశ్వర అండ్ కో ఫోన్స్: 51, 81.
ప్రో: రావూరి గోపాలరావు
ధాన్యం, బియ్యం, కమీషను ఏజంటుం, మార్టేరు (ప. గో. జిల్లా)

జయప్రదమగుగాక
ది 18-11-68 వ తేదీన నల్లగొండ జిల్లా మిరియాలగూడలో నూతనముగా
శ్రీ ముదుండి కొండ్రాజు,
శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు గార్లచే
నిర్మించబడిన
రాజా రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు
ప్రారంభోత్సవ సందర్భమున హృదయపూర్వక అభినందనలతో
ఫోన్ : 115, 275
గణపతి ట్రేడర్సు
ప్రొప్రయిటర్ : శిద్ధిరెడ్డి గణపతిరావు
తవుడు ఎగుమతి మరియు కమీషన్ ఏజంట్లు
పాలకొల్లు (ప. గో. జిల్లా)

పారిస్ శాంతి చర్చలలో సైగాన్ పాల్గొనే అవకాశం

స్నేహ, సద్భావాలతో సమస్యా పరిష్కారాన్ని కోరుతున్నట్టు ప్రెసిడెంట్ థియూ ప్రకటన

సైగాన్, నవంబర్ 17—

దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్‌వాన్ థియూ స్నేహ, సదవగాహనలతో సమస్యను పరిష్కరించుకొనాలన్న ఆకాంక్షను వెలిబుచ్చడంతో శాంతి చర్చలలో సైగాన్ ప్రతినిధివర్గం పాల్గొనడానికి దోహదకరంగా సూచించిన రాజీ పథకం త్వరలోనే వెలువడగలదని ఇక్కడ అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నాయి.

వియత్నాంలో జాతీయ సమాఖ్యకు స్వతంత్ర పరిపతి కల్పించి ప్రతిపాదనను వ్యతిరేకించినప్పటికీ, పారిస్ శాంతి చర్చలకు సుమారు రెండు వారాలలోనే దక్షిణ వియత్నాం తన ప్రతినిధివర్గాన్ని పంపవచ్చునని ప్రభుత్వ సన్నిహిత వర్గాలు తెలియజేశాయి.

ఉపాధ్యక్షుడు గుయెన్ కావోకీగాని, ప్రెసిడెంట్ థియూ సోదరుడు గుయెన్‌వాన్ కియూ గాని ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించవచ్చునని కొన్ని అధికార వర్గాలు సూచించాయి.

త్రికియూ ఆస్ట్రేలియా. ఇటలీలో రాయబారిగా పనిచేశాడు. ఆయన ప్రస్తుతం పంచార రాయబారిగా వున్నారు. ఆయనతో ప్రెసిడెంట్ తరచుగా సంప్రతింపులు జరుపుతారు.

ఈ పదంతులపై తమ అభిప్రాయాన్ని తెలుపడానికి మంత్రులు నిరాకరించారు. కాని, ఉపాధ్యక్షుడు త్రికి కొత్త బాధ్యతను వహించరేమోనన్న సందేహాన్ని కొన్ని ప్రభుత్వ సన్నిహిత వర్గాలు వెలిబుచ్చాయి.

ప్రెసిడెంట్ థియూ ఒక ప్రకటనలో స్నేహ, సదవగాహనలు పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ ప్రకటనను ప్రెసిడెంట్ ప్రతినిధి దక్షిణ వియత్నాం అధికార వార్తాసంస్థకు అందజేశారు. సమాచార మంత్రిత్వ శాఖ ప్రతినిధి కూడా ఈ ప్రకటనను విడుదల చేశారు.

హానోయ్ వైఖరి

హాంకాంగ్, నవంబర్ 17— వియత్నాంగ్ రాజకీయ విభాగమైన దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సమాఖ్య "స్వతంత్రమైన, సమానమైన భాగస్వామిగా పారిస్ శాంతి చర్చలలో పాల్గొనితీరాలని విన్న ఉత్తర వియత్నాం పునరుద్ఘాటించింది.

ఈ మేరకు ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ చేసిన ప్రకటనను హానోయ్ వార్తాసంస్థ విడుదల చేసింది.

సైగాన్ పాలకవర్గం అమెరికా చేతులలో "కీలుబొమ్మ" అని, దానికి ప్రజలకు ప్రాతినిధ్యం వహించే హక్కు లేదని ఆ ప్రకటన తెల్పుతున్నది.

నవంబరు 13వ తేదీన అమెరికా విదేశాంగ శాఖ చేసిన ప్రకటనకు సమాధానంగా హానోయ్ ఈ ప్రకటనను జారీ చేసింది.

ఉత్తర వియత్నామీయులతో సైగాన్ వద్ద పోరాటం

సైగాన్, నవంబర్ 17 — ఇక్కడికి సుమారు 70 మైళ్ళలో ఉత్తర వియత్నామీయులు చేసిన దాడిని అమెరికా వైమానిక దళం త్రిప్కికొట్టినదని విన్న ఇక్కడ సైగాన్ ప్రతినిధి చెప్పారు.

కమ్యూనిస్టులు కంబోడియావైపు పలాయితులుకాగా, కొనసాగిన పోరులో 24 మంది కమ్యూనిస్టులు మరణించినట్టు కూడా ఆయన చెప్పారు.

కార్మిక చట్టాల క్రోడీకరణ

లేబర్ కమిషన్ కమిటీ సూచన

న్యూఢిల్లీ నవంబర్ 17— వేతనాలు, బోనస్, రిట్రెంచ్‌మెంట్, బదిలీ, సెలవు, హాలిడే వేతనాలకు సంబంధించిన అన్ని చట్టాలలోని సూత్రాలను పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు అనువర్తించే విధాన ఒకే చట్టంకింద క్రోడీకరించాలని జాతీయ లేబర్ కమిషన్‌చే నియమింపబడిన కార్మిక శాఖ నిర్వహణ కేంద్ర అవగాహన బృందం చేసిన ముఖ్యమైన సిఫారసులలో ఒకటి.

ఈ అవగాహన బృందంలో ఏడుగురు సభ్యులు వున్నారు. దీనికి కేంద్ర లేబర్ కమిషనర్ శ్రీ ఒ. వెంకటాచలం నాయకత్వం వహించారు.

ఈ బృందం మరికొన్ని సలహాలిస్తూ, పారిశ్రామిక వివాదాల చట్టం యూనివర్సిటీలలోను, విద్యా సంస్థలలోను, పరిశోధన సంస్థలు, క్లబ్బులలో పనిచేసే ఉద్యోగులకు కూడా రక్షణ కల్పించగలిగి వుండాలని పేర్కొన్నది.

పైన పేర్కొన్న సంస్థలలో పనిచేసే వారికి వేతనాలు, తదితర ఉద్యోగ పరిస్థితులను సమష్టిగా చర్చలకు నిర్ధంకావడం ద్వారాను, న్యాయస్థానాల ద్వారా చక్కబరుచుకొనే అవకాశం ఎందుకు కల్పించరాదో అంతుపట్టడంలేదని ఆ సంఘం అభిప్రాయపడింది.

ఈ అవగాహన బృందం కార్మిక శాఖ నిర్వహణకు చెందిన వివిధాంశాలను పరిశీలించి 16 సిఫారసులు చేసింది.

ఆఫ్రో - ఆసియన్ దేశాల సమస్యలు

మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

హైదరాబాద్, నవంబర్ 16— పెక్కు ఆఫ్రో-ఆసియన్ దేశాలు స్వాతంత్ర్యం సముపార్జించుకున్నప్పటికీ, ఇంకా పేదరికం నిరక్షరాస్యత, వైరాన్యాల నుంచి ఇంకా విముక్తి కాలేదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఇక్కడ వివరించారు.

ఈ దేశంలో అనేకం ఆర్థికంగా అభివృద్ధి గాంచలేదని, వ్యవసాయం ఆధునికీకరణ ద్వారా కొంతవరకు నిరుద్యోగ సమస్యనూ పరిష్కరించు కొంటున్నదని ఆయన అన్నారు.

"వర్ధమాన దేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధి" అన్న అంశంపై జరిగిన అంతర్జాతీయ కోర్సు ముగింపు సభలో ప్రసంగిస్తూ శ్రీ రాజు పై విధంగా అన్నారు.

రెండున్నర నెలంపాటు జరిగిన ఈ కోర్సుకు సమైక్య అరబ్ రిపబ్లిక్, మలేసియా, థాయిలాండ్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, సూడాన్, నేపాల్‌లనుంచి 17 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

లఘుపరిశ్రమల రంగంలో ఇండియా గడించిన అనుభవాలను పాలు పంచుకొనడానికి వీలుగా ఈ కోర్సు నిర్వహించబడింది.

రష్యాచే మానవ చోదితం కాని మరొక రాకెట్ ప్రయోగం

మాస్కో, నవంబర్ 16— మానవ చోదితం కాని ప్రోటాన్-4 అనే రోదసీ నౌకను సోవియెట్ యూనియన్ నేడు ప్రయోగించింది.

మానవచోదితం కాని రోదసీ నౌకలలో ఇదే అతి పెద్దదని, అధికారిక్యా ప్రకటించారు.

దీని మొత్తం బరువు 17 టన్నులుకాగా, దానిలో దీనికి అమర్చిన శాస్త్రీయ పరికరాల బరువు 12 టన్నులు.

మాల్టా ప్రధాని కలకత్తా ఆగమనం

కలకత్తా, నవంబరు 16— మాల్టాప్రధాని డాక్టర్ జి.వి. అలివియర్ నేటి రాత్రి టోక్యో నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇండియాలో 12 రోజులు పర్యటిస్తారు. మాల్టా ప్రధానికి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

చెక్ కమ్యూనిస్టులలో తీవ్ర విభేదాలు

పార్టీ సెక్రటేరియట్ పదవి నుంచి ప్రముఖ అభ్యుదయవాది నిష్క్రమణ

ప్రాగ్, నవంబర్ 17—

తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసిన చెకొస్లోవాకియా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ మూడు రోజుల సమావేశం నేడు ముగియగానే ప్రముఖ అభ్యుదయవాది శ్రీ జెనెక్ ఎక్‌ల్యారీ పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు.

పార్టీ ప్రెసిడియంలో మాస్కో అనుకూలుడు, సంప్రదాయవాది అయిన వాసిలీ బిలాక్‌కు పార్టీ ఉన్నత సంస్థ సెక్రటేరియట్‌లో స్థానం కల్పించినట్టు కూడా ప్రాగ్ రేడియో ప్రకటించింది.

పార్టీ వ్యవస్థలో మార్పులు చేయడానికి ఉద్దేశించిన కొన్ని ప్రతిపాదనలను సెంట్రల్ కమిటీ ఆమోదించింది. వాటి ప్రకారం పార్టీని శాసించే 21 మంది సభ్యులలో కూడిన ప్రెసిడియంకు కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. చెక్ కమ్యూనిస్టులకు విడిగా పాలకవర్గం నిర్మితమవుతుంది.

కమ్యూనిస్టు పార్టీ మహాసభ తిరిగి వాయిదా పడినట్టు మరొక తీర్మానం ప్రచురపడుతున్నది. పార్టీలోని అభ్యుదయవర్గం కేంద్ర సంఘంనుంచి సంప్రదాయవర్గాన్ని తొలగించడానికి క్రిందటి వేసవికాలంనుంచి పార్టీ మహాసభను జరపేటట్టు చూడడానికి ప్రయత్నాలు జరుపుతున్నది.

సంస్కరణోద్యమంద్వారా నిర్మాణాత్మకమైన ఫలితాలను సాధించడానికి యత్నించాలని పార్టీ సెంట్రల్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

చెకొస్లోవాకియాలో సోవియెట్ సేనలను నియమించడానికి కారణభూతమైన ఒప్పందాన్ని పరస్పర గౌరవం ప్రాతిపదికపై అమలుపరచాలని కూడా పార్టీ తీర్మానించింది.

పార్టీలో విభిన్న వర్గాల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి వీలుగా రాజీ ప్రతిపాదనలుగా ఈ తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ పార్టీ ప్రథమ కార్యదర్శిగా ఎన్నికకావడంతో క్రిందటి జనవరిలో ప్రారంభమైన సంస్కరణోద్యమంలో పొడసూపిన విపరీత ధోరణులకు పొరపాటును తొలగించవలసిన అవసరాన్ని 590 మంది కమిటీ సభ్యులు స్పష్టంచేసినట్టు అధికార వార్తాసంస్థ తెలియజేసింది.

పార్టీ 14 వ మహాసభ జరగడానికి ముందు సంపూర్ణమైన యథాస్థితి తిరిగి నెలకొనేటట్టు చూడాలని, ఇతర సోషలిస్టు దేశాలతో సంబంధాలను సుస్థిరం చేసికొనాలని కమిటీ అభిప్రాయపడినట్టు కూడా ఈ వార్తా సంస్థ ప్రకటించింది.

అద్యతన భేదిలో పార్టీ మహాసభను కోరరాదని క్రిందటి గురువారంనాడు కమిటీకి శ్రీ డ్యూబ్‌చెక్ విజ్ఞప్తిచేశారు.

ప్రాగ్ విద్యార్థుల బైఠాయింపు సమ్మె

సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలు తిరిగి చెలరేగగలవన్న భయాందోళనలతో దేశభవిష్యత్తును గురించి పార్టీ నాయకులు చర్చిస్తూ వుండగా నిన్న ప్రాగ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

చెకొస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ సంప్రదాయవాదులు సంస్కరణోద్యమాన్ని మందగింపజేసేందుకు చేస్తున్న ప్రయత్నాల పట్ల నిరసనగా తాము సమ్మె ప్రారంభించినట్టు విద్యార్థి వర్గాలు వివరించాయి.

ఇక్కడికి ఆగ్నేయంగా 13 మైళ్ళలో వున్న ఓలోమాయిక్ పట్టణంలో కూడా విద్యార్థుల సమ్మె జరిగినట్టు వార్తలు అందాయి.

చెరకు ఉత్పత్తిదారుల కార్యాచరణ సంఘ సమావేశం

హైదరాబాద్, నవంబర్ 17— ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల కార్యాచరణ సంఘ సమావేశం 22 వ తేదీన ద్వారకా హోటల్‌లో జరుగుతుంది.

ప్రభుత్వం టన్ను ధర వందరూపాయలు నిర్ణయించిన తరువాత పరిస్థితిని చర్చిస్తారు.

ఈ సంగతిని సంఘ అధ్యక్షులు శ్రీ జి. నారాయణరెడ్డి విన్న తెలియజేశారు.

కేంద్రం సహాయంతో బందరు రేవు అభివృద్ధి

జిల్లా పరిషత్తు సన్మాన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, నవంబరు 16—

చిన్నరేవుల అభివృద్ధి పథకం క్రింద బందరు, కాకినాడ రేవులు అన్నివిధాల అభివృద్ధి చెందగలవని, ఈ రెండు రేవుల అభివృద్ధి భర్చును కేంద్ర ప్రభుత్వం భరించే సూచనలు కానవస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

నేటి సాయంత్రం కృష్ణాజిల్లా పరిషత్తు వారు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ ఆయన ఈ విషయం చెప్పినప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

సమావేశానికి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఎంచాయతీ సమితి అధ్యక్షులు, జిల్లా నాయకులు, జిల్లా అధికారులు హాజరైనారు.

సభకు పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి కూడా వేదిక నలంకరించారు.

కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి స్వాగతవచనం చదివి సమర్పించారు.

ప్రతిఏటా అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతంలో నాగార్జున సాగరు కాలువలు త్వరితగతిన పూర్తి చేయించి సకాలములో నీటిని విడుదలచేయాలని, రిగులు సహాయమును ప్రభుత్వమే భరించి పేయించి నీటితీరువను, అభివృద్ధి పన్నుద్వారా ప్రభుత్వపు పెట్టుబడిని వసూలు చేసికొన్నచో ఆర్థికముగా వెనుకబడిన కృష్ణాజిల్లా ప్రాంతం సర్వతోభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు.

అతివృష్టివల్ల డెల్టా ప్రాంతాలలో కూడా ఏటఏటా లాలు దెబ్బతింటున్నవని, డ్రయినేజి సెన్సు పథకమును వెంటనే అమలు పరచి వరద నిరోధక చర్యలను అమలుపరచవలెనని అన్నారు.

కృష్ణాజిల్లాలో ఎడువుల కర్మాగారము, క్రిమి కీటక నివారణ మందులు తయారీ చేసే కర్మాగారముల నిర్మాణం అత్యవసరమని స్వాగతవచనంలో జిల్లా పరిషత్తు వారు సమర్పించిన సన్మాన పత్రంలో పేర్కొన్నారు.

ఆటోమొబైల్ పనులలో అధికతర పురోభివృద్ధిగాంచి 'న్రేహా ఆటోనగర్'సు 276 ఎకరములలో ప్రత్యేకముగా నెలకొల్పుకున్న ఈ జిల్లాలోనే చిన్నకాలువల ఉత్పత్తి పథకమును అమలుపరచాలని, జిల్లాపర్యటలో ముఖాభివృద్ధికి బందరు నౌకాశ్రయ పథకమును అమలు పరచుట అవసరమని కూడా ముఖ్యమంత్రిని స్వాగతవచనంలో కోరారు.

కృష్ణాజిల్లాలో ఆహారోత్పత్తి

కృష్ణాజిల్లా ఆహార ఉత్పత్తి సంఘం అధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు జిల్లా ఆహార ఉత్పత్తి వివరములు నివేదికను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు.

జిల్లాలో పున్న వ్యవసాయసంపద సమగ్రంగా అందరి చేతులకు అందాలని, రైతులకు, రైతు కూలీలకు సకల సదుపాయాలు సమకూర్చాలని శ్రీ మండలి వెంకటకృష్ణారావు కోరారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"అధిక ఆహార ఉత్పత్తి పథకాలను రూపొందించడానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతను కమిటీను ఏర్పాటుచేసి కృషి చేయడం అనందించవలసిన విషయం.

"దనదాన్యం పండకపోయినా చేపలు తిని బ్రతికేటంత చేపల సంపద మనకున్నది. మత్స్య పరిశ్రమాభివృద్ధికి ధనం అధిక మొత్తంలో ఖర్చుచేయాలి.

"69-74 సంవత్సరాలలో అమలుజరుపుకొంటూన్న చతుర్థ ప్రణాళికలో తొమ్మిది వేల కోట్లను రాష్ట్రాలు కోరుతున్నాయి. 650 కోట్ల ప్రణాళికను మన రాష్ట్రం కోరి చతుర్థ ప్రణాళికలో కలుపమన్నాడు.

రాష్ట్రి ఎంత సమకూర్చుకో గలదు, కేంద్ర రాష్ట్రానికి ఎంత యివ్వగలదు అనే సమస్యలు యింకా తేలలేదు, రెండు నెలలో అదీ తేలిపోతుంది.

"మనం రెండు, మూడు పంచవర్ష ప్రణాళికలలోగాని, తరవాతనుగాని మన కార్యక్రమాలు అమలు జరుపుకోడానికి 380 కోట్లు అవసరం అయినది.

"స్థానికంగా తీర్చుకొనే సమస్యలు జిల్లా పరిషత్తులు, సమితులు ప్రజల సహకారంతో నెరవేర్చుకొనక తప్పదు.

"జిల్లా పరిషత్తులు విద్యా అభివృద్ధికార్యక్రమం చేపట్టాలని అయన సూచించారు. రోడ్ల నిర్మాణాలు, డ్రయినేజి అభివృద్ధికి జిల్లా పరిషత్తుకు ప్రత్యేక అధికారాలుకూడా యివ్వడం అవసరమని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

"కార్యక్రమం ప్రకారం, కేటాయింపులు ప్రకారం కృష్ణాజిల్లాకు కూడా ఆర్థిక సహాయం లభిస్తుంది.

"మన రాష్ట్రాన్ని క్రమశిక్షణలో ముందుకు తీసుకుపోవాలిగాని రాజకీయ కక్షలలో దిగజారి పోకూడదని హెచ్చరించారు. బాధ్యతల నిర్వహణలో అప్రమత్తత పనికిరాదు. మనోధైర్యంతో ప్రతి ఒక్కరు ముందుకు పోయి మంచి పరిణామాలను సాధించాలని కోరారు.

బందరు రేవు అభివృద్ధి

"చిన్నరేవు అభివృద్ధి పథకంగా కాకినాడ, బందరును ప్రాధాన్యం యిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వమునకు వప్పగించాలని చూస్తున్నామని. మైనరు పోర్టులుగా కాకినాడ, బందరు అభివృద్ధి చెందక తప్పదని ముఖ్యమంత్రి చెప్పారు.

"గోదావరి, కృష్ణా, విజాంసాగర్ వారికి మాత్రమే "అన్నదాత" అని పేరు అని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ పేరును కృష్ణా జిల్లా నిలబెట్టుకోవాలన్నారు.

దేశంలో ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధముల ప్రభుత్వం, ప్రజలు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కోరారు.

పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు వందనసమర్పణచేశారు.

మునిసిపాలిటీ పౌర సన్మానం

చైర్మన్ శ్రీ పన్నాల వేణుగోపాలరావు సన్మానపత్రం చదివి సమర్పించారు.

అందులో బందరు రేవు అభివృద్ధి పంచనిటీ సరళ పథకం. భూగర్భ మురుగు పారుదల పథకం అమలు జరపడానికి తగు సహాయం చేయాలని కోరారు.

తుపానువల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి నిధినుంచి, ప్రధానమంత్రి నిధుల నుంచి ధనాన్ని కేటాయించవలసినదిగా కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమకు జరిగిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ చతుర్థ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలోని చిన్నరేవులైన బందరు; కాకినాడ రేవుల అభివృద్ధికి తగిన ధనాన్ని కేటాయించగలమని హామీఇచ్చారు, ఆంధ్ర రాష్ట్రంలో అనావృష్టి వల్ల 171 కాలూకాలు నష్టపడినవని, అందుకై ప్రభుత్వం 8 కోట్లు ఖర్చు పెట్టినదని, ఇంకా కేంద్ర ప్రభుత్వ సహాయంతో సుమారు 10 కోట్లు ఖర్చు చేయగలదని చెప్పారు.

ఇటీవల ఇక్కడ తుపానువల్ల బందరు, దివి, గుడివాడ, కైకలూరు తాలూకాలు నష్టపడినవని అందును తప్పకుండా సహాయం అవసరాల మేరకు అందజేయాలని కలెక్టర్‌కుఅధికారం యివ్వబడినదని ముఖ్యమంత్రి అన్నారు.

భారతదేశంలో అన్ని ప్రాంతాలు; పట్టణాలు అభివృద్ధి చెందుతుంటే-అభివృద్ధికి నోచుకొని పట్టణం బందరు ఒక్కటేనని అయన తన విచారం వెలిబుచ్చారు. ఇందుకు ప్రజల లోపం కూడా కలదన్నారు. బందరు పౌరులు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కు రాష్ట్రం పీఠాధిపతి శ్రీ త్రివిక్రమ రామానంద స్వామి ఆశీస్సులు పలికారు. మత సంబంధమైన విద్యా బోధన పాఠశాలలో అవసరమన్నారు.

పురపాలక సంఘం తరపున ఉపాధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి శ్రీరామమూర్తి, స్మారక సంఘం తరపున శ్రీ నాయుడు నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

బందరు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్యపు యంత్రాలయ వర్తకుల ధర్మదాయ సంఘం ఆధ్వర్యాన 80 వేల రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సభకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతవహిస్తూ ప్రజలలో ఆధ్యాత్మిక శక్తి అభివృద్ధి కావాలని, సాంఘిక సేవా సంఘాలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి అమలుజరపాలని కోరారు. ఈ సంఘం అమలు జరిపిన అనేక సేవా కార్యక్రమాలను, శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి సేవలను మంత్రి కొనియాడారు.

సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి స్వాగతంచెప్పి మంత్రులకు సన్మానపత్రాలు చదివి సమర్పించారు.

శ్రీ వేమూరి వెంకటరత్నం మంత్రులను హారమాలాలంకృతులు జేశారు.

రాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ బందరు పట్టణంలో ప్రముఖ వ్యాపారులున్నారని, వారు రాష్ట్ర అవసరాలనే తీరుస్తున్నారని, అందుచేత బందరు అవసరాలు వ్యాపారులే తీర్చుకొనాలని కోరారు.

శ్రీ మద్ది సుదర్శనం ప్రసంగం

ప్రముఖ పారిశ్రామికవేత్త, పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం ప్రసంగిస్తూ బందరు వర్తక ప్రముఖులు ఎప్పుడూ కాంగ్రెసుకుఅండదండలుగా వుంటున్నారని, ఎదుగుబొదుగులేని బందరు పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి తోడ్పడాలని కోరారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఇలాంటి సంఘం చేస్తున్న ప్రజాసేవ బందరుకే పరిమితం కాకుండా రాష్ట్రానికి కూడా సేవ చేయాలన్నారు. శ్రీయుతులు వేమూరి వెంకటరత్నం, జి. వి. గున్నయ్యశెట్టి వంటి వ్యాపారులు పరిశ్రమలు నెలకొల్పి బందరును పారిశ్రామిక కేంద్రంగా తీర్చి దిద్దాలన్నారు.

మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలనే తలంపు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నదని అది అమలుజరిపినప్పుడు బందరులో కూడా మత్స్య పరిశ్రమను విధిగా అమలు జరుపగలమని హామీ ఇచ్చారు.

సంతాన సంపదతప్ప అన్ని సంపదలు బందరులో పెంచుకోవాలని, వ్యాపారులు పరిశ్రమలు నెలకొల్పాలని అయన కోరారు. అట్టివారికి ప్రభుత్వ సహాయం లభించగలదని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి వందన సమర్పణ చేశారు.

సెంట్‌మేరీస్ విద్యా సంస్థలు

బందరు సెంట్‌మేరీస్ అది ఆంధ్రమదన మోహన విద్యా సంస్థలో నూతనంగా నిర్మించిన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

సంస్థల అధినేతలు శ్రీ బి. వి. వి. రత్నం, శ్రీమతి రత్నమ్మ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఈ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్త్రీల కళాశాలను నెలకొల్పాలని ముఖ్యమంత్రిని కోరారు. శాసన సభ్యులు శ్రీ పెడకింగు లక్ష్మణరావు స్త్రీల కళాశాల ఆవశ్యకతను ముఖ్యమంత్రికి వివరించారు.

బాలికలు బాలురుతల్సిరి ముఖ్యమంత్రిని పూలమాలలతో ముంచెత్తారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గౌరవార్థం శ్రీ తలమలశెట్టి లక్ష్మీనరసయ్యనాయుడు కాస్మాపాలిటన్ క్లబ్‌లో తేనీటి విందు చేశారు.

పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వ సహాయం

(1 వ పేజీ తరువాయి)

లించి ఆయన సందేశాలను వ్యాప్తిలోకి తీసికొనిరావలసిన అవసరం కనిపిస్తుంది. ప్రపంచ మంతట నాగరికత పెరిగినప్పటికి ఒక రకమైన అశాంతి వుంది. దేశ స్వాతంత్ర్యం సంపాదించడం అనే ఒక కార్యక్రమంతల్ల గాంధీజీగొప్పవారుకాలేదు. సంఘంలో మొత్తం ప్రపంచంలో మార్పులకు, నైతిక విలువలకు మెరుగు పెట్టారు. అర్థికంగా బలహీనంగా, సాంఘికంగా నీచంగా పరిగణింపబడి అట్టడుగున ఉన్న హరిజనుల విషయం ముందుగా తీసికొన్నాడు.

దేశంలో ఉండవలసినదానికన్నా ఎక్కువగా రాజకీయాలున్నాయి. మనది మత రాహిత్యమైన దేశం. ఒక మతానికి అంట గట్టడం ప్రమాదకరం. ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైంది. వివిధ జీవిత దృక్పథాలుగల వ్యక్తులు అందరూ కలసి గాంధీ బోధనలను వ్యాప్తిలోనికి తేవాలి. భారతదేశ, ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సంఘంలో మార్పులు తీసికొని రావలసిన అవశ్యకత ఉంది.

కొత్తగా క్లబ్బులు స్థాపించుచున్నారంటే భయంగా ఉంటుంది. కాని ఇటువంటి ఉన్నత ఆశయాలతో ప్రారంభింపబడడం సంతోషం. అని పేర్కొన్నారు.

డాక్టర్ ఎస్. వి. జోగారావు గాంధీజీ సిద్ధాంతాలను వివరించారు. క్లబ్ వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ జి. వి. కృష్ణారావు వందనసమర్పణ చేశారు.

జిల్లాకాంగ్రెసు కార్యకర్తల సమావేశం

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ "ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకంటే కాంగ్రెస్ సంస్థలు చేసే పనులకు ఎక్కువ ప్రాధాన్యంఇవ్వాలి. ప్రత్యేకమైన బాధ్యత ఉంది. గాంధీజీ శత జయంత్యుత్సవాల సందర్భంలో కార్యకర్తలు శక్తి కొంది గ్రామాలకు పాదయాత్రలు చేసి గాంధీజీ బోధనలను వివరించారు, మహాత్మాజీ మన దేశానికి, ప్రపంచానికే గాక, సంఘానికి మానవ జాతికే నూతన సందేశాన్ని అందించారు.

నేను కూడా 19వ తేదీన నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేయనున్నాను, అని తెలియజేశారు.

శ్రీ కొమ్మనేని నీలారామయ్య ప్రార్థన చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జోసెఫ్ శేషసంవత్సరం చేయదలచిన కార్యక్రమాన్ని వివరించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి శ్రీ చెనిగళ్ళ సత్యనారాయణరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం, శాసన సభ్యులు శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, జి. వి. రత్నయ్య, జి. వెంకటరెడ్డి, పామర్లపాటి అంకినీడు ప్రసాద్, కనక్కాయల అంకమ్మ, శ్రీమతి భవనం జయప్రద, శ్రీయుతులు పుతుంబాక శ్రీరాములు, జి. గంగాధరరెడ్డి, ఎస్. కోటిరెడ్డి, ఎ. నాగిరెడ్డి, కె. ఉమామహేశ్వరరావు, జి. వి. పున్నయ్యశాస్త్రి ప్రభృతులు అనేక మంది హాజరైనారు.

బోధనాభాషగా ప్రాంతీయ భాషలు

జైపూర్, నవంబర్ 17— బోధనాభాషగా ప్రాంతీయ భాషలు వుండాలలని కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ విన్న ఇక్కడ చెప్పారు.

హిందీని బలవంతంగా ఇతరులపై రుద్దడం తన కిష్టంలేదని, అదే విధంగా ఇంగ్లీషునుకూడా ఇతరులపై రుద్దరాదని ఆయనఅన్నారు.

రెడ్డి ప్రసంగిస్తూ బందరులో ఇలాంటి సంఘం చేస్తున్న ప్రజాసేవ బందరుకే పరిమితం కాకుండా రాష్ట్రానికి కూడా సేవ చేయాలన్నారు. శ్రీయుతులు వేమూరి వెంకటరత్నం, జి. వి. గున్నయ్యశెట్టి వంటి వ్యాపారులు పరిశ్రమలు నెలకొల్పి బందరును పారిశ్రామిక కేంద్రంగా తీర్చి దిద్దాలన్నారు.

మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలనే తలంపు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నదని అది అమలుజరిపినప్పుడు బందరులో కూడా మత్స్య పరిశ్రమను విధిగా అమలు జరుపగలమని హామీ ఇచ్చారు.

సంతాన సంపదతప్ప అన్ని సంపదలు బందరులో పెంచుకోవాలని, వ్యాపారులు పరిశ్రమిలు నెలకొల్పాలని అయన కోరారు. అట్టివారికి ప్రభుత్వ సహాయం లభించగలదని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి వందన సమర్పణ చేశారు.

సెంట్‌మేరీస్ విద్యా సంస్థలు

బందరు సెంట్‌మేరీస్ అది ఆంధ్రమదన మోహన విద్యా సంస్థలో నూతనంగా నిర్మించిన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్

"కల్తీ విషయంలో వర్తకుల వాదన అర్థసత్యం మాత్రమే"

తూర్పు గోదావరి సంఘం సభలో కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ స్పష్టీకరణ

అయితే, చట్టంలో సవరణలు అవసరమేనని కేంద్రానికి శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కాకినాడ, నవంబరు 17—

ఆహార కల్తీ నిరోధక చట్టంలో కొన్ని లోపాలు వున్నమాట వాస్తవమే. అయినా, అంతమాత్రంచేత కల్తీ విషయంలో కిరాణా వ్యాపారులలో తప్పు లేదనే వాదనతో పూర్తిగా ఏకీభవించలేమని తూర్పు గోదావరి జిల్లా రిటైల్, హోల్ సేల్ కిరాణా మర్చంట్సు అసోసియేషన్ చతుర్థ వార్షికోత్సవం సభకు అధ్యక్షత వహిస్తూ కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి స్పష్టీకరించారు.

అయితే, కేంద్ర ప్రభుత్వం కల్తీ నిరోధక చట్టంలో సవరణ చేయవలసిన అవశ్యకత కలదని, ఈ విషయంలో పురపాలక సంఘాల పాత్ర నామమాత్రమని, తాను చేయవలసిన సహాయానికి ఎప్పుడు వెనుదీయమని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు శ్రీ వి. వి. ఎస్. పాత్రుడు సభను ప్రారంభిస్తూ కల్తీచేస్తున్న వ్యక్తిని తన్నక శిక్షించవలసినదే అని, చట్టాన్ని అమలు జరపవద్దని ఏ వర్తకుడు కోరడంలేదని. కాని తప్పు ఎరుగని చిన్న కిరాణా వర్తకుడు బాధపడుతున్నాడని విశదీకరించారు.

ఈ సమస్యా పరిష్కారానికి రాష్ట్ర సంఘం ద్వారా కాని, లేదా న్యాయ స్థానాలలో రిట్ వేయడం తప్ప గత్యంతరం లేదని కాకినాడ పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పొన్నమండ రామచంద్రరావు అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు శ్రీ డి. వి. ప్రసాదరావు ప్రసంగిస్తూ ఇప్పుడుల మంచి గట్టెక్కడానికి రాష్ట్ర సంఘాన్ని బలపరచుకొనడం తద్వారా కషాయం కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ గంజి శేషగిరిరావు పెద్దలు అయిన పెద్దలే ప్రమాణాలను నిర్ణయించలేని పరిస్థితి వుంటే, సామాన్య కిరాణా వర్తకులు సరకు ప్రమాణాన్ని ఏ విధంగా నిర్ణయించగలరని ప్రశ్నించారు.

అమలాపురం కిరాణా, జనరల్ మర్చంట్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ గుత్తి సూర్యనారాయణ, కాదేమరిగూడెం వర్తక సమాఖ్య తరపున శ్రీ పొన్నాడ సత్యనారాయణ ఆహార కల్తీనిరోధక చట్టంలోని లోపాలవలన చిల్లర వర్తకులు ఎటువంటి బాధలకు గురవుతున్నారో వివరించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మద్దాలి పిల్లయ్య తొలుత స్వాగతం పలికారు.

కేంద్ర ప్రభుత్వంవారు ఆమోదించిన ఆహారపదార్థాలలో కల్తీనిరోధక చట్టం ప్రధాన ఆశయానికి అభినందిస్తూ, చట్టంలోని నిబంధనలు కాని. ఈ చట్టంకింద తయారయిన రూల్సు కాని, అమలుజరిపే పద్ధతులు కాని. ఈ ఆశయ సాఫల్యానికి ఏవిధంగాను ఉపకరించనందున తగు సవరణలు అవసరమని ఈ సభవారు అభిప్రాయపడుతూ సవరణలు చేయవలసిన దిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తూర్పు గోదావరి జిల్లాలో సంక్షేమ పథకాలు

విజయవంతంగా నిర్వహించబడుతున్నట్లు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి నవంబరు 17 — తూర్పు గోదావరిజిల్లాలో 1967-68 వ సంవత్సరపు వివిధ సాంఘిక సంక్షేమ పథకాల క్రింద హరిజనులకు ఆర్థికంగా వెనుకబడిన తరితర తరగతుల వారికి విద్యా సంబంధమైన సహాయక దర్యలే గాకుండా ఇతర ప్రోత్సాహక దర్యలు కూడా విజయవంతంగా గైకొన్నట్లు తెలుస్తున్నది.

వాలుగు లక్షల 33 వేల ఖర్చుతో 75 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. పద్దెనిమిది గ్రామాలలోని హరిజనవాడలో రద్దీని తగ్గించడానికి గాను 935 హరిజన కుటుంబాలకు నివేశన స్థలాలు ఇచ్చినట్టు సమీక్ష వలన తెలిసింది.

హరిజనులకు నివేశన స్థలాలతోబాటు ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టుకోవడానికి వంద రూపాయలు ఇచ్చారు.

150 మంది కళాశాల విద్యార్థులకు ఒక వసతి గృహం నడుపబడుతున్నది. 230 మంది హైస్కూలు పిల్లలకు కూడా ఒక హాస్టలు వుంది. హాస్టల్సుమీద లక్ష 36 వేలు వెచ్చించబడింది.

4,093 మంది విద్యార్థులకు వసతికల్పించే 124 హాస్టల్సుకు సబ్సిడీలు లభిస్తున్నాయి.

శ్రీ మరుపిళ్ళ చిట్టి 70 వ జన్మదినం

విజయవాడ, నవంబరు 17— శాసన సభ్యులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి 70 వ జన్మదినోత్సవం జరుపుటకు కొత్తపేట కార్యాలయంలో శ్రీ సిగా బుచ్చన్న పాత్రుడు అధ్యక్షతన సభ జరిగినది. కార్యక్రమాన్ని నిర్వహించుటకు అహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఉపాధ్యాయుల వయః పరిమితి విషయంలో ప్రభుత్వం ఉత్తర్వులు

అసమగ్రంగా వున్నాయని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 17 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయుల పదవీ విరమణ విషయంలో ఆగస్టు 22వ తేదీన హైకోర్టు ఇచ్చిన తీర్పును యథాతథంగా అమలు జరపడానికి నిశ్చయించినది. ఈ మేరకు ఈ నెల ఎనిమిదవ తేదీన ఉత్తర్వులను విడుదల చేసింది. దీనివలన ఈ నెల 30 వ తేదీలోగా 55 సంవత్సరాలు, 58 సంవత్సరాలు పూర్తయిన ఉపాధ్యాయులు 60 సంవత్సరాల వరకు కొనసాగడం, 30 వ తేదీ తర్వాత 55 సంవత్సరాలు పూర్తయిన ఉపాధ్యాయుల ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుంది.

ఈ ఉత్తర్వుల వల్ల అనుభజ్ఞులు, పాండిత్యం కలిగిన పెద్దలను విద్యారంగం కోల్పోయే ప్రమాదం వున్నదని. ఆగస్టు 22వ తేదీన ఉపాధ్యాయ ప్రతినిధులు ప్రభుత్వానికి సూచించిన విధంగా ఇటు యువకులకు, అటు అనుభవజ్ఞులైన పెద్దలకు దెబ్బతగలకుండా మధ్యేమార్గంగా వున్నరీతిలో చించి తగిన ఉత్తర్వులను విడుదల చేయడం అవసరమని, శాసన మండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు మొన్న హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

పదవీ విరమణ వయస్సు గురించి ఈ నెల ఏడవ తేదీన విడుదల చేసిన మరొక ఉత్తర్వులో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లక్ష్యం కానప్పుడు 55 సంవత్సరాలు పూర్తయిన గ్రాడ్యుయేట్ టీచర్లను ఒక్కొక్క సంవత్సరం చొప్పున 60 సంవత్సరాల వరకు ఉద్యోగాలలో కొనసాగించే అవకాశం కల్పిస్తూ, మిక్కిలి కొరతగా వున్న భాషా పండితుల విషయం మాత్రం ప్రభుత్వం మరచిపోయినదని ఆయన విమర్శించారు.

భాషా పండితుల కొరతవున్న మాట వాస్తవమే అని, వారి సర్వీసును 60 సంవత్సరాల వరకు అంచెలవారీగా కొనసాగించే విధంగా త్వరలోనే ఉత్తర్వులను విడుదల చేయగలమని అధికారి హామీ ఇచ్చారని శ్రీ కోటేశ్వరరావు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల సర్వీసును ఆయా పాఠశాలల పాలకవర్గాలు అవసరమని భావిస్తే 60 సంవత్సరాల వరకు కొనసాగించే అవకాశం ఈ ఉత్తర్వులో కల్పించినట్టు ఆయన వివరించారు.

వయోపరిమితి విషయంలో ప్రభుత్వం ఈ నెల ఏడు, ఎనిమిదవ తేదీలలో విడుదల చేసిన రెండు ఉత్తర్వులు అసమగ్రంగా వున్నాయని, ముఖ్యమంత్రి, విద్యామంత్రి ఈ విషయంలో పునరాలోచించి ఇటు యువకులకు, అటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు దెబ్బతగలని విధంగా ఉత్తర్వులను విడుదల చేయవలెనని శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తిచేశారు.

సర్పావరంలో "శాంతినికేతన్"

స్వామి రామానందతీర్థచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సర్పావరం, నవంబరు 17— హృదయంలో విశ్వమైత్రియే దైవతత్వమని స్వామి రామానందతీర్థ ఇటీవల ఇక్కడ శ్రీరామతీర్థ శాంతినికేతన్‌ను ప్రారంభిస్తూ అన్నారు.

తన పిల్లపై ప్రేమ నుంచి సర్వమానవులపై ప్రేమను విస్తరింప జేయాలని, ప్రపంచంలో బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని శ్రీ స్వామి రామానందతీర్థ అభిప్రాయపడ్డారు.

సభకు వై. ఎస్. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రామారావు అధ్యక్షత వహించారు.

సంస్థకు శ్రీ కోసూరి కేశవరావు పుస్తకాలను బహూకరించారు.

శాంతినికేతన్‌ను అభివృద్ధి చేయడానికి డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా, శ్రీ పి. ఎస్. ప్రకాశరావు కార్యదర్శిగాను విరాళాలు వసూలు చేయడానికి ప్రత్యేక సంఘం ఏర్పడినది.

తొలుత సీతారామపురంలోని ప్రశాంత ఆశ్రమాన్ని స్వామిజీ సందర్శించారు.

మైలవరం సమితి కాంగ్రెసు సమావేశం

మైలవరం, నవంబరు 17 — మొన్న కృష్ణాజిల్లా మైలవరం సమితి కాంగ్రెసు కార్యకర్తల, పానుభూతిపరుల సమావేశం ఇక్కడి రహదారి బంగాళాలో సమితి కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు శ్రీ దగ్గుమల్లి మధుసూదనరావు అధ్యక్షతన జరిగినది.

శాసనసభ్యులు శ్రీ చనమోలు వెంకట్రావు ఎన్నికల తరువాత పార్టీ పరిస్థితి, కార్యక్రమాలను వివరించారు.

సమితి కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ జాలూరు ఆదిశేషు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

మైలవరం పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మజీకొండ వెంకటలక్ష్మయ్య అభినందనలు తెలిపారు. శ్రీ జాటి యతిరాజులు "జనగణమన" పాడారు.

విజయవాడలో బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీలలో ప్రథమురాలుగా ఎన్నికైన ఎడాది వయస్సుగల పాపకు బహుమతి ప్రదానం చేస్తున్నప్పటి చిత్రం. వేదికపై శాసనసభ్యులు డాక్టర్ టి. వి ఎస్ చలపతిరావును చూడవచ్చు

కృష్ణా జిల్లాలో జనసంఘం నూతన కార్యవర్గాల ఎన్నిక

విజయవాడ, నవంబరు 17— మొన్న ఇక్కడ శ్రీ బోసు వెంకటేశ్వరరావు అధ్యక్షతన కృష్ణాజిల్లా జనసంఘం సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ సి. వి. ఆచార్యులు. ఉపాధ్యక్షులు: శ్రీ వల్లగుళ్ళ సత్యనారాయణ చౌదరి, శ్రీ బోగాది వెంకటేశ్వర్లు. కార్యదర్శి: శ్రీ బాయన అప్పారావు. సహాయ కార్యదర్శులు: శ్రీ మేడిశెట్టి నరసింహరావు, శ్రీ పి. వి. నరసారెడ్డి. కోశాధికారి: శ్రీ శ్రేష్ఠి భరతశాస్త్రి.

కార్యవర్గం సభ్యులు: శ్రీ నల్లజర్ల నరసింహరావు తుమ్మలపల్లి సదాశివరావు, కాట్రగడ్డ నాంచారయ్య, పెయ్యేటి వెంకట్రావు, నీరుకొండ గోపాలరావు, కనపర్తి వెంకటేశ్వర్లు.

అఖిలభారత ప్రతినిధి: శ్రీ కీసర యోగానందశర్మ.

ప్రాదేశిక ప్రతినిధులు: శ్రీ రేకపల్లి రామారావు, భోగాది వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి సదాశివరావు.

గుడివాడ మండల సమితి

గుడివాడ, నవంబరు 17— భారతీయ జనసంఘం గుడివాడ మండలసమితి మొన్న శ్రీ పెయ్యేటి వెంకటరావు ఇంటి వద్ద శ్రీ కొట్రాడ్డ నాంచారయ్య అధ్యక్షతన సమావేశమై నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: డాక్టర్ కె. వి ఎస్. పి. శర్మ. ఉపాధ్యక్షులు: శ్రీ పార్లపల్లి లక్ష్మీనరసారెడ్డి శ్రీ బంగ సింహాచలం, కార్యదర్శి: శ్రీ చంద్రాల లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కోట విశ్వేశ్వరశర్మ శ్రీ రెడ్డి రంగారావు. కోశాధికారి: శ్రీ నోరి వెంకటరామశర్మ.

కార్యవర్గం సభ్యులు: సర్వశ్రీ పెయ్యేటి వెంకటేశ్వరరావు, డాక్టరు యల్లాంజాల లక్ష్మణమూర్తి, కూచిభట్ల శాండిల్య కృష్ణమూర్తి, కర్రి సూర్యప్రకాశరావు. చొప్పరపు అన్నంరాజు, యల్లంభట్ల రామకోటేశ్వరరావు వడేం శ్రీమన్నారాణమూర్తి, చప్పా రామచంద్రరావు, పర్తి భాస్కరరావు పడమట భీష్మయ్య, కంచెపల్లి వెంకట నారాయణ, వెంట్రప్రగడ రాధాకృష్ణమూర్తి, ప్రభాన రామకృష్ణప్రసాద్.

ప్రాంత ప్రతినిధిగా శ్రీ రేకపల్లి రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కైకలూరు మండల సమితి

కైకలూరు, నవంబరు 17— జనసంఘం కైకలూరుమండలకమిటీని ఎన్నుకొనడానికి మొన్న కాళపాశెంలో శ్రీ కాట్రగడ్డ నాంచారయ్య అధ్యక్షతన సమావేశమయారు. ఈ కింది వారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఉప్పులూరి బాపిరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ గొర్తి రామకృష్ణశర్మ, శ్రీ నల్లపర్లనరసింహమూర్తి, కార్యదర్శి, శ్రీ మేడిశెట్టి నరసింహారావు, సహాయకార్యదర్శులు: శ్రీ పన్నాస రాపులు, శ్రీ పెద్దిరెడ్డి సత్యనారాయణ. కోశాధికారి: శ్రీ బలిన పోతరాజు, ప్రాదేశిక ప్రతినిధి: శ్రీ మేడిశెట్టి నరసింహారావు.

అవనిగడ్డ సమితి

అవనిగడ్డ, నవంబరు 17— అవనిగడ్డ సమితి జనసంఘం సర్వసభ్య సమావేశం శ్రీ బాదర్ల నాంచారయ్య అధ్యక్షతన మొన్న జరిగినది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ భోగాది వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీ బాదర నాంచారయ్య, కార్యదర్శి: శ్రీ ఎం. ఎల్, వి. నారాయణ, సహకార్యదర్శి: శ్రీ ఆది రాపువరావు, కోశాధికారి: శ్రీ కొల్లూరు కృష్ణమూర్తి.

నందిగామ సమితి

నందిగామ, నవంబరు 17— నందిగామ సమితి మండల జనసంఘం సర్వసభ్య సమావేశం ప్రదేశ్ విభాగ్ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అధ్యక్షతన మొన్న జరిగినది ఈ కింది కార్యవర్గాన్ని నూతన సంవత్సరానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ పీరుకొండ గోపాలరావు. ఉపాధ్యక్షులు: శ్రీ కొంగర జగన్నాథం, శ్రీ రాంకొండ వెంకటకృష్ణనాయుడు కార్యదర్శి: శ్రీ యలవల్లిరామనరసింహదీక్షితులు, సహ కార్యదర్శులు: శ్రీ దలపాటి సత్యనారాయణ, శ్రీ గుడిమెట్ల పూర్ణచంద్రరావు కోశాధికారి: శ్రీ మహంకాళి సూర్యనారాయణ. ప్రాదేశిక ప్రతినిధి: శ్రీ ములకలపల్లి లక్ష్మీప్రసాద్.

సభ్యులు: శ్రీయుతులు చిరుమామిళ్ళ కోటయ్య చిరుమామిళ్ళ చిన నాగభూషణం, పోట్నీడి కన్నయ్య, రాఘవపురపు తిరుపతిదాసు, గాదిపర్తి రామనాథం, రంగశెట్టి పుడుషోత్తం, నెలపర్తి సత్యనారాయణ, కొర్లి వెంకటసుబ్బారావు. పబ్బతి అనంతరాములు, బి. వి. నారాయణ, పబ్బతి రామమోహనరావు.

కంచికచర్ల సమితి

కంచికచర్ల నవంబరు 17— మొన్న కంచికచర్ల సమితి మండలి జనసంఘం సర్వసభ్య సమావేశం జరిగినది. ఈకింది కార్యవర్గాన్ని నూతన సంవత్సరానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ కీసర యోగానందశర్మ, ఉపాధ్యక్షులు: శ్రీ బొడ్డా వెంకటేశ్వరరావు. కార్యదర్శి: శ్రీ కంకణాల పుల్లారావు, సహాయ కార్యదర్శి: శ్రీ పాసి నేని సుబ్బారావు. కోశాధికారి: శ్రీ కందుకూరి కోటేశ్వరరావు.

సభ్యులు: శ్రీయుతులు సమిడిపూడి బాపారావు, కాటుమనేని వెంకటేశ్వరరావు, భండారు సదాశివరావు, బెల్లంకొండ గోపాలకృష్ణయ్య, కొమ్మూరి సుబ్బారావు.

జగ్గయ్యపేట సమితి

జగ్గయ్యపేట, నవంబరు 17— మొన్న జగ్గయ్యపేట సమితి కమిటీ జనసంఘం సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కింది అడ్‌హాక్ కమిటీని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ కనపర్తి వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: డాక్టరు కొదాలి నాగేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ పడమటి నరసింహం. సహాయ కార్యదర్శి: శ్రీ ముత్యాల సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ తూములూరి పురుషోత్తం.

తిరుపతి మండల జనసంఘం ఎన్నిక

తిరుపతి, నవంబరు 17— మొన్న తిరుపతి మండల జనసంఘం సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కింది వారు తిరుపతి మండల సమితికి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

అధ్యక్షులు: శ్రీ కె.వి.ఆర్. వీరవ్యశెట్టి. ఉపాధ్యక్షులు: శ్రీ వి. మునుస్వామిరెడ్డి. కార్యదర్శి: శ్రీ జి పి. సారథి. సహాయ కార్యదర్శి: శ్రీ డి. అదినారాయణ. కోశాధికారి: శ్రీ మన్నవ రామచంద్రరావు. మరి 16 మంది సభ్యులు.

విశాఖ జిల్లాలో జనసంఘం ప్రాదేశిక ప్రతినిధులు

అనకాపల్లి, నవంబరు 17— విశాఖ జిల్లాలో జనసంఘానికి ఈ కింది ప్రాదేశిక ప్రతినిధులను ఎన్నుకొన్నారు: విశాఖపట్నం: శ్రీ బచ్చిరిశెట్టి బంగార్రాజు, అనకాపల్లి: శ్రీ గుండా సూర్యనారాయణమూర్తి, యలమంచిలి: శ్రీ పీటూరి రాధాకృష్ణశర్మ, నర్సీపట్నం: శ్రీ ఎస్.ఎస్, కామేశ్వరరావు. మారుగులు: శ్రీ మండల జయశ్యామలరావు.

సత్తెనపల్లిలో ప్రయివేటు ఆసుపత్రికి ప్రారంభోత్సవం

సత్తెనపల్లి, నవంబరు 17— డాక్టరు రత్నాకరం, ఎస్.ఆర్.ఆచార్య నిర్వహించనున్న శ్రీశ్రీనివాసనర్సింగ్‌హోమ్‌కు ప్రారంభోత్సవం ఇటీవల ఇక్కడ జరిగినది. చికిత్సాలయానికి ప్రారంభోత్సవం శ్రీ కల్లూరి చంద్రమౌళి చేశారు.

డాక్టరు జి. రాఘవాచార్యులు వైద్య విషయంలో తమ అనుభవాలను విశదీకరించారు.

శ్రీమతి త్రిపురనేని సౌధ వన్ను, శ్రీ పత్రి జగన్నాథరావు: డాక్టరు దిగవాగరాజు, శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు మొదలయినవారు నర్సింగ్ హోమ్ అభివృద్ధిని కాంక్షిస్తూ మాట్లాడారు.

"అభినవ సహదేవ"
డా॥ యేటెళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
600 పేజీలు: వెల: రు. 12 లు.
పశువుల పాలిట కల్పవృక్షము.
పశువ్యాధులకు అమ్మిరకాల మందులు మా వద్ద దొరుకును.
కోళ్ళ పరిశ్రమ వెల: రు. 3-00.
జీరోజిన్ పాలఉత్పత్తికి
పౌను వెల: రు. 3-00.
సహదేవ పశువైద్య ఫార్మశి
మారిస్ పేట, తెనాలి.

భారత ప్రభుత్వం కేంద్ర జలవిద్యుత్ సంఘం

కోట, నాగార్జునసాగర్ డామ్‌సైట్, నంగల్, క్రాకపారిలలోని సాంకేతికశిక్షణా కేంద్రాలకు నలుగురు ఇన్‌స్ట్రక్టర్లు కావలయును, అభ్యర్థులు లభ్యమైతే ఒక పోస్టు షెడ్యూల్డ్ కులాలకు / తెగలకు కేటాయించబడింది. లేనిపక్షంలో రిజర్వుకానట్టు పరిగణింపబడుతుంది.

జీతము: 205-7-240-8-280-10-290 ఇది-15-350తో పాటు మామూలు బత్యాలు. వయోపరిమితి: 35 సంవత్సరాల వరకు. అనుభవం: మెట్రిక్యులేషన్ వాంఛనీయం

ఎక్స్‌కవేటర్లు, గ్రేడర్లు, క్రేనులు, ఇతర ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంటులను నడిపించడంలోను, మెయిన్‌టెయిన్ చేయడంలోను, ఓవర్‌హాల్ చేయడంలోను కనీసం మూడు సంవత్సరాల అనుభవం వుండాలి. భారీ వాహనాలను తోలడానికి లైసెన్సువుండితీరాలి. వెల్డింగ్‌లో పరిజ్ఞానం వాంఛనీయం. సి. దబ్ల్యు. అండ్ పి. సి. నిర్వహించే టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులుగాని, ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లమోగాని లేక గుర్తించబడిన ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన తత్సంబంధమైన గ్రేడ్‌లుగాని ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత వుంటుంది.

అర్హతలు, వయస్సు, అనుభవం మొదలైనవాటిని ఉటంకిస్తూ వాటితోబాటు అవసరమైన అటెస్టు చేయబడిన సర్టిఫికెట్లు/సెర్టిఫికేయిట్స్ మరియు షెడ్యూల్డ్‌కులాల/తెగల యోగ్యతా పత్రాలతోబాటు దరఖాస్తులను కనీసం 1968 నవంబరు 30 నాటికి చేరునట్లు న్యూఢిల్లీ 11, షాజహాన్ రోడ్, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ (వాటర్‌వింగ్) ఎ.డి.ఎం. II సెక్షన్/చైర్మన్ వారికి అందునట్లు పంపవలయును. ఇంటర్వ్యూలకు పిలవబడిన అభ్యర్థులకు ప్రయాణభత్యాలు ఇవ్వబడవు. గవర్నమెంట్ సర్వీసు, ప్రభుత్వాధీన సంస్థలలో పనిచేస్తున్నవారు తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలెను.

davp 580 (50)/68

భారత నౌకాదళం

విశాఖపట్టణంలోని ఇండియన్ నావికి చెందిన ఈ క్రింది సర్వీసులకు ఆమోదింపబడిన కంట్రాక్టర్ల లిస్టుపై వ్యక్తులనుంచి/సంస్థల నుంచి రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. కొత్త సరకుల సప్లయి తాజా మాంసం కోళ్ళు 5 లక్షల 40 వేల రూపాయలు, తాజా చేపలు, గుడ్లు, కోళ్ళు. లక్ష 44 వేల రూపాయలు. మిరియాలు మొదలైన సందారాలు రు. 50 వేలు, తాజాకూరలు లక్షయాభై వేల, రూపాయలు తాజాపళ్ళు రు. 58 వేలు, తాజా బంగాళాదుంపలు రు 90 వేలు తాజాఉల్లిపాయలు 28 వేలు కట్టెలు చార్‌కోల్ రు. 20 వేలు, కార్బన్ అర్బనీ / స్లాక్‌లైమ్ రు. 600.
2. సర్వీస్ పెర్సనల్‌కు యూనిఫారం కుట్టుట రు. 28 వేలు.
3. సివిలియన్ పెర్సనల్‌కు దుస్తులు కుట్టుట. రు. 2000,
4. పిల్లల పాదరక్షలు బాగు చేయుట రు. 48000.
5. నావల్ హాస్పిటల్ లినెన్‌ను ఉతుకుట రు. 5000.
6. ఎర్లిక్ బట్టలను ఉతుకుట రు. 1000.
7. బరువు తూచే యంత్రాలను బాగు చేయుట / ఓవర్‌హాల్ చేయుట/విర్వహించుట రు. 2000

రిజిస్ట్రేషన్ కావలసిన బటములను స్పష్టంగా ఉదహరిస్తూ పాగ్ ఆఫీసర్, కమాండింగ్- ఇన్- చీఫ్, ఈస్టరన్ నావల్ కమాండ్, విశాఖపట్టణం వారికి దరఖాస్తులు 1968 డిసెంబరు 3 నాటికి చేరునట్లు పంపాలి.

davp 681 (27) 68.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేల్ నోటిఫికేషన్

పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంట్‌కు చెందిన ఈ దిగువ అన్‌సర్వీసబుల్ T&P పరికరాలను 3-12-1968 వ తేదీ ఉదయం 11 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్. & బి.) టి. & యం. డివిజన్, విజయవాడ వారి ఆఫీసు ఆవరణలో బహిరంగ వేలంలో అమ్ముతారని తెలియజేయబడుతున్నది. వస్తువుల కెదురుగా ఇవ్వబడిన ప్రభుత్వ 'బిడ్' ఎమౌంట్‌తో పాటు ప్రారంభిస్తారు. వేలం పాడవలచుకొన్నవారు వేలం ప్రారంభించకముందు ప్రభుత్వ 'బిడ్'లోని నాలుగవవంతు డిపాజిట్ చేయవలసి వుంటుంది. వేలంలో విజయం పొందినవారి డిపాజిట్లను వేలం పూర్తియైన వెంటనే తిరిగి ఇచ్చివేస్తారు.

టి. అండ్ పి. పరికరములు ఆఫీసు పనిచేసే రోజున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటలవరకు వచ్చి చూచుటకు వీలగును.

విజయం పొందిన వేలం పాటదారుడు మిగతా సొమ్మును వేలం ధృవీకరణ తెలియజేసిన అనంతరం 30 రోజులలోగా చెల్లించాలి.

ఎ. పి. డబ్ల్యు ఎపెండిక్స్ "డి" కోడ్ లోని అమ్మకపు నిబంధన లన్నింటిని నోటీసు బోర్డుమీదగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. అండ్ బి.) టి అండ్ ఎం. డివిజన్, విజయవాడ—2 అడ్రసులోగాని చూడవచ్చును.

వస్తువు నెం	వర్ణన	ప్రభుత్వ పాత మొత్తం రు
1.	మాల్కోమ్ మూర్ రోలర్ నెం. 65	3,000/-
2.	మూర్కామ్ మూర్ రోలర్ నెం 16	2,500/-
3.	గ్రీన్ పెట్రోల్ రోలర్ నెం. ఎ పి. డబ్ల్యు. 837 ఇంజన్‌తో సహా	5,501/-
4	ఇంటర్నేషనల్ హార్వెస్టర్ ఫ్యూయల్ పంప్ సెట్స్ (ఎ) ఎస్. నెం 13069 (బి) 17381, (సి) 13421 (డి) 7803 ఆర్. (ఇ) 16103. ఎఫ్ విత్ అదు నెంబర్లు ఇంజెక్టర్స్ 16 నెంబర్లు	900/-
5	మిల్లర్ కాంక్రీట్ మిక్చర్ నెం. 10/7 బి ఎస్ 26496 ప్రేమ్ ఓల్ రస్టన్ ఇంజన్ డ్రాక్ నెంబర్ 33303	725/-
6	మూర్కామ్ మూర్ రోలర్ నెంబర్ 37	2,000/-

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి.)
టి. అండ్ ఎమ్. డివిజన్, విజయవాడ.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

మంచి కమీషనుపై బట్టల ఏజంట్లుకావలెను. పెర్లిసువర్టింగ్సు, సూటింగ్సు, లాలువాలు, బుష్‌షర్టింగులు ఉచితనమూనాలుతీసుకొనండి. LUXMI FABRICS, LUDHIANA-1.

ప్రకటన

కోసూరు, దివి తాలూకా, కృష్ణాజిల్లా

నెహ్రూగారి జన్మదినోత్సవ సందర్భమున గ్రామ పంచాయితీ ఆఫీసువద్ద కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ మెంబరైన శ్రీ గుత్తికొండ గోపాలరావుగారిచే తాతియ పతాకావిష్కరణజరుపబడినది. గ్రామంలోని పాఠశాలల బాలబాలికలు, పిన్నలు, పెద్దలు, పంచాయితీ సభ్యులు కలసి నెహ్రూగారి పటంతో గ్రామమంతా "నెహ్రూనామ" నినాదములతో గొప్ప ఊరేగింపు జరిపిరి. అనంతరం పంచాయితీఆఫీసువద్ద బహిరంగ సభ జరుపబడినది. ప్రముఖ కాంగ్రెస్‌వాది మేకా సర్వయ్యగారు నెహ్రూగారి జీవిత చరిత్రను సంగ్రహముగా వివరించిరి. ప్రసంగానికి "వందేమాతరం" ప్రసాదించి, పనిచిద్దిన హృదయాలలో హత్తుకొనిపోయిన నాయకుడు. ఆయనకు అయినదే సాటి" అని ఉపన్యసించి బిందా వేణుగోపాలరావుగారు ఉద్బోధించిరి. శ్రీ పరుచూరి రామమోహనరావుగారు బాలబాలికలకు అరటిపండ్లు, బూంది, స్వీట్సు తెప్పించి పంచిపెట్టిరి. కోవలేటివు బ్యాంకు అధ్యక్షులైన బోడుకాటి వెంకటస్వామిగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

(సం) యం. బి. ఆర్, విశ్వేశ్వరరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్శిటీ

డ్రాఫ్ట్‌మన్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం రూ 130-5-170-7½-200. యూనివర్శిటీ రూల్స్ ప్రకారం ఇవ్వబడే అలవెన్సులు.

అర్హతలు :—

మెకానికల్ ఎస్. సి ఇ

ఈతిబాధలకు లోనైన ప్రజలకు సత్వర సహాయం

సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి రాష్ట్ర జనసంఘం విజ్ఞప్తి

తెనాలిలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షుడుగా శ్రీ జూపూడి, కార్యదర్శిగా శ్రీ రెడ్డి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి. నవంబరు 17—

రాష్ట్రంలో చాలా ప్రాంతాలు ఇంకా కరవుతో వుండగా సారవంతమైన ప్రాంతాలు తుపానుకు గురి అయి అపార నష్టం పొందడం దురదృష్టమని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థించుకొనలేక పోయిందని ఆంధ్రప్రదేశ్ జనసంఘం జనరల్ కౌన్సిల్ సమావేశం ఒక తీర్మానంలో విమర్శించింది.

ఈ సభ విన్న ఇక్కడ కన్యకా పరమేశ్వరీ మీటింగ్ హాలులో అఖిలభారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్ సింగ్ భండారీ అధ్యక్షతన జరిగింది.

తొలుత ఈ సమావేశం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శ్రీయుతులు సుందర్ లాల్ రాయ్, కుంజి బిహారీలాల్, ఎన్. డి. సాత్వల్కర్, బాలా, శాస్త్రి, హర్దాస్, పైడా సుబ్బరామయ్యల మృతికి సానుతాప తీర్మానం ఆమోదించారు.

ప్రసంగాలు జరిగిన తరువాత ఈ సభలో రెండు ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించబడినాయి.

రాష్ట్రంలో కరవుతుపాను పరిస్థితులపై శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రాష్ట్రంలో వాటిలిన ఈ ప్రకృతి విపత్తులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకోలేక పోయిందని విమర్శిస్తూ కొన్ని సూచనలు చేసింది,

తాలూకాస్థాయినుంచి రాష్ట్రం వరకు అన్నిస్థాయిలలోను సలహా సంఘాలు సహాయక చర్యలకై ఏర్పరచాలని, బాధిత ప్రాంతాలకు కిస్తు రెమిషన్ ఇవ్వాలని, తువుక ధరల దుకాణాలను తెరవాలని, తక్కావీ ఋణాలను, ఇతర వసూళ్ళను ఆపాలని, దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వాలని సూచించారు.

రైతులకు గ్రాంటులు రెవెన్యూ అధికారులు ద్వారా ఇవ్వాలని. వ్యవసాయ కూలీలకు పునరావాస సౌకర్యాలు కలిగించాలని, ఎళుపుల మేత బ్యాంకును ఏర్పరచాలని, పి. ఎల్. 480. సహాయక వస్తువులు చవుకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని కూడా సూచించారు.

రాజకీయ పరిస్థితిపై మరొక తీర్మానాన్ని శ్రీ ఎ. లక్ష్మీనారాయణ ప్రతిపాదించారు.

రాష్ట్రంలో రాజకీయ పరిపాలన పట్ల ప్రజలలో విముఖత ఏర్పడుతున్నదని పరిస్థితి క్షీణిస్తున్నదని ఆ తీర్మానంలో విమర్శించారు.

మరొక తీర్మానాన్ని ఆమోదిస్తూ రాష్ట్రంలో జాతీయ శక్తులన్నీ ఒకటై అతివాద కమ్యూనిస్టు, పాకిస్తాన్ అనుకూల వర్గాలను, క్రైస్తవ శక్తులను ప్రతిఘటించాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి వందమందికిపైగా ప్రతినిధులు హాజరైనారు.

ఈ సభలోనే ఈ సంవత్సరానికి రాష్ట్ర జనసంఘం అధ్యక్షుని ఎన్నిక జరిగింది

జనసమందిని సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అధ్యక్షులుగాను శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనారు.

ఈ సభ నూతన అధ్యక్షునికి కార్యవర్గ సంఘానికి సభ్యులను నామినేట్ చేయడానికి అనుమతి ఇచ్చింది.

(2 వ పేజీ తరువాయి)

కాపు బాగుగా ముదిరిపోయిన స్థితిలో మళ్ళీ పూర్తి మోతాదు ఎరువు ప్రతికేసే పాదులకు సీసు పెట్టవలయును. అట్టి స్థితిలో మినపకాయ ముదిరి ఎండే స్థితిలో వుంటుంది. కనుక, అవినీపోయి చెడిపోదు. అరుదల వెంట మినుము తీయించి ఎండిన పిదప గుట్టలు వేయించి ప్రతి దాన్ను విలువు. అడ్డం కూడా పైపాటు చేయించి అవసరమైన రీతిని బోదులుఏర్పరచవలెను.

లాభాలు

1. దున్ని ప్రత్యేకంగా వేసేకంటె 25 నుంచి 30 రోజులు ముందు వేయవచ్చు. ప్రతి పైరు ఎంత ముందు పడితే అంత కాపు ఎక్కువ విలువుస్తుంది.

2. ప్రతిజల్లే క్రిమికీటక సంహారక మందులు, మినుముపైకూడా స్ప్రే చేయబడును, గనుక మినుము కూడా బాగా కాపు నిలుస్తుంది.

3. మినుములో మిశ్రమముగా వేసిన ప్రతి ప్రత్యేకంగా వేసినదానికంటె కాపు బాగా పిలిచి అధిక దిగుబడినిస్తుంది. తెగుళ్ళు కూడా తక్కువే.

గుడివాడ తాలూకా కీపూడిలో ఈ పద్ధతి గత సీజనులో చాలా జయప్రదమై వున్నందున, ఈ సంవత్సరం మొత్తం గ్రామమంతా మినుములో ప్రతి మిశ్రమ పంటగా పైన వివరించిన పద్ధతిలో వేయదోతున్నారు. ప్రత్యేకంగా దున్ని వేసిన ప్రతి ఎకరాకు 800 కిలోలు పండగా, మినుములో వేసిన ప్రతి, మినుము మామూలుగా పండగా ఎకరాకు 1100 కిలోలు పండినది. ప్రతి ధర రాబోయే సీజనులో - కిలో 18 పైసల నుంచి 2—25 పైసలవరకు వుండే అవకాశం, స్పష్టంగా కనిపిస్తోంది. కనుక నీరు వచ్చే అవకాశమున్నచోట మినుము వేసే ప్రతి ఎకరంలోను మిశ్రమ పంటగా, ప్రతివేసి లాభం పొందుదుగాకని మనవి చేస్తున్నాను. అందులోను "కృష్ణవత్తి" విత్తనాలు దొరికేమేరకు ఈ రకమే విస్తరించేహంగా వేయవచ్చు. పద్ధతిలోని సాధక బాధకాలు యింకా తెలిసికోవాలంటే గత సీజనులో జయప్రదంగా పండించిన కీపూడి గ్రామస్థులను స్వయంగా సంప్రదించవలగును.

ప్రతి ధర ఎంతో ఆకర్షణీయంగావుంది, క్రమబద్ధమైన మార్కెటింగ్ పరిస్థితులు, పామ్రదు కాటన్ మార్కెటింగ్ సొసైటీ ఏర్పాట్లు పూర్తి చేసిన ఈ తరుణంలో. ఇపే కించి మినుములో ప్రతివేసే అవకాశాన్ని జారవిడిచినచో, మళ్ళీ సంవత్సరం తిరిగి వచ్చేవరకు మనకు అవకాశం లభించదు. కనుక, మినుములో మిశ్రమ పంటగా ప్రతి రైతు ఈ నూతన పద్ధతి నవలంబించి నిస్సందేహంగా ప్రతివేసి. అత్యధిక లాభం పొందవచ్చు. ఈ నూతన పద్ధతిని ప్రతి ఎకరంలోను ప్రతి జయప్రదంగా పండించగలమని అనుభవమున్నవారు తేలికగా గ్రహించారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada, Editor; Narla Venkateswara Rao.

ఆంధ్ర శాసనసభ అంచనాల సంఘం సభ్యులు

పంజాబు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 17 — శ్రీ కె. అత్యంతరెడ్డి నాయకత్వాన గల 20 మంది ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల సంఘం సభ్యులు పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో వ్యవసాయ విధానాలను, విత్తనాల శీఘ్ర కృషిని పరిశీలించే నిమిత్తం పర్యటన జరిపి ఇక్కడికు తిరిగి విచ్చారు.

వీరు పంజాబులో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని, లూధియానాలోని వ్యవసాయ పరికరాల కర్మాగారాన్ని సందర్శించి వ్యవసాయ శాఖ అధికారులతో సంభాషణలు జరిపారు. ఉత్తర ప్రదేశ్‌లో వంద్ సగరి వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయంచే నడుపబడుతున్న క్షేత్రాన్ని సందర్శించారు

కమిటీ సభ్యులు విన్న ప్రదాని శ్రీమతి ఇందిరాగాంధీని. లోకసభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇక్కడ ప్రారంభించిన సమాచార కేంద్రాన్ని కూడా వారు సందర్శించారు,

ఇక్కడ నుంచి హైదరాబాద్‌కు బయలు దేరి వెళ్ళారు.

సీనియర్ సిబ్బందిపై ఆర్. టి. సి. చిన్నచూపు

మినిసీరియల్ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. నవంబరు 17— రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఇంతగా అభివృద్ధి కావడానికి కారణమైన ఆ సంస్థలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగుల పట్ల కార్పొరేషన్ మేనేజమెంటు ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ మినిసీరియల్ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు ఆందోళన వెలిబుచ్చారు.

విన్న ఇక్కడ జరిగిన సీనియర్ సూపర్ వైజరీ సిబ్బంది సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తూ, పూర్వపు ఎస్.ఎస్, రైల్వే, హైదరాబాద్ సేట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను మేనేజమెంటు ఉల్లంఘిస్తున్నదని, ప్రమోషన్లలో యువతరానికి అవకాశం ఇవ్వాలనే మిషతో మేనేజమెంటు కావాలనే సీనియర్ సిబ్బంది శక్తి సామర్థ్యాలకు ప్రతిఫలం ఇవ్వడంలేదని విమర్శించారు.

సమావేశాన్ని శ్రీ కె. ఎస్. ఆర్. అచార్యులు ప్రారంభిస్తూ బదిలీఅయిన ఉద్యోగుల సమావేశం 1969 జనవరిలో జరపాలని అన్నారు.

తదుపరి తీసుకొనవలసిన చర్యలను రూపొందించేందుకు తొమ్మిదిమంది సభ్యులతో ఒక ప్రత్యేక సంఘం ఎన్నిక అయింది.

రాష్ట్ర సరిహద్దులవద్ద దొంగ రవాణాదారుల అరెస్టు

విజిలెన్స్ సెల్‌చే 215 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం

హైదరాబాద్ నవంబర్ 17— రాష్ట్ర సరిహద్దులవద్ద దాడులు జరిపి రు. 24 వేల 758 విలువగల 215 క్వింటాల్స్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 25 మంది దొంగ రవాణాదారులను విజిలెన్స్ శాఖ అరెస్టు చేసినట్టు ఆ శాఖ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు చెప్పారు.

బ్లాక్ మార్కెటింగ్ వంటి నేరాలపై 28 మందికి శిక్షలు పడేటట్టు ఆయన అన్నారు.

వినోదపు పన్నులో కార్పొరేషన్‌కు వాటా

ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17— వినోదపు పన్నులో 90 నుంచి 95 శాతం కార్పొరేషన్‌కు దక్కే విషయం పానుకూలమయేటట్టు చూడగలనని ముఖ్యమంత్రి మొన్న తనను కలుసుకున్న ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

నగర్ మేయర్ శ్రీమతి నాయక్, స్థాయీసంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు.

ప్రొఫెసర్ జి. పి. రామయ్య స్వచ్ఛంద పదవీవిరమణ

హైదరాబాద్, నవంబరు 17— ఉస్మానియా వైద్యకళాశాల ఆపరేటివ్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ జి. పి. రామయ్య స్వచ్ఛందంగా కోరుతున్న రిటైర్‌మెంటును ప్రభుత్వం ఆమోదించింది.

ఆయన ఇటీవల ఇంగ్లండులో శస్త్రచికిత్స పొందారు.

ప్రభుత్వ వైద్యుల ప్రయివేట్ ప్రాక్టీసును నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసిన తరువాత ఆయన స్వయంగా రిటైర్‌మెంటు కోరుకున్నారు.

గుంటూరులో కుమారి ఎస్ ఆర్ లక్ష్మి భరతనాట్యాన్ని తిలకించి పశ్చిమ జర్మనీ ప్రొఫెసర్ జాబెట్ థామస్ ప్రశంసించినప్పటిచిత్రం

క్రీడాభిరామం

బొంబాయి - గుజరాత్ రంజీ ట్రోఫీ :

బొంబాయి జట్టుకు బోనస్ పాయింట్

5 వికెట్ల నష్టానికి 268 పరుగులు: రెండవరోజు లంచ్‌కి బ్యాట్ చేస్తున్న స్థితి

బొంబాయి, నవంబరు 17—

ఇక్కడ జరుగుతున్న బొంబాయి-గుజరాత్ జట్ల రంజీట్రోఫీ మ్యాచ్‌లో నేటి మధ్యాహ్న భోజన విరామ సమయానికి బొంబాయి జట్టు 5 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేసింది.

వేగంగా పరుగులు సాధించినందుకు బోనస్ పాయింట్ కూడా బొంబాయి జట్టు పొందింది.

గుజరాత్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 151 పరుగులు చేసింది.

అంటే ఇప్పటికే బొంబాయి జట్టు గుజరాత్ స్కోరును మించి 117 పరుగులు చేసిందన్నమాట.

విన్న బొంబాయి జట్టు గుజరాత్ జట్టును 151 పరుగులకే ఆలౌట్‌చేసి ఒక వికెట్ నష్టానికి 143 పరుగులుచేసి నేడు తమ మొదటి లక్ష్యమైన గుజరాత్ మొదటి ఇన్నింగ్స్ స్కోరును అవలీలగా అధిగమించింది.

అంతేకాకుండా త్వరితగతిలో స్కోరు చేసినందుకు ఒక బోనస్ పాయింట్ కూడా పొందింది.

నేడు ఆట ముగిసేలోగా బొంబాయి జట్టు తమ ఇన్నింగ్స్‌ను తొందరగానే మూసి గెల్చేందుకు డిక్లేర్ చేయవచ్చు.

భారత-సోవియెట్ జిమ్నాస్టిక్స్ పోటీలు

ఛాంపియన్‌షిప్ రష్యా కైవసం

పాటియాలా, నవంబర్ 17— జాతీయ క్రీడాసంస్థ ఇక్కడ నేడు నిర్వహించిన ఇండో—సోవియెట్ జిమ్నాస్టిక్స్ పోటీలలో ఇవ్వాడు దేశంలో పర్యటిస్తున్న రష్యన్ జట్టు గెల్చింది.

రష్యన్ క్రీడాకారుల బృందం నాయకులు పెర్వో జరిగిన అన్ ఈవెంట్స్‌లోను అయిదింటిని గెల్చారు. భారతదేశం ఒకటే గెల్చింది.

రాష్ట్రీకబాడీ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైదరాబాద్‌లో నేటి నుంచి ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 17 — రామ్ నారాయణ్, జైస్వాల్ మెమోరియల్ ఫ్రాంక్ ట్రోఫీ కబడ్డీ పోటీలు 18 వ తేదీ నుంచి ఇక్కడ గుజరాతీ విద్యా మందిరంలో జరుగుతాయి.

ఇందులో పది జట్లు పాల్గొంటున్నాయి.

జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

మద్రాసుపై కేరళ విజయం

హైదరాబాద్, నవంబర్ 17 — దక్షిణ మండలం జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కేరళ జట్టు మద్రాసు జట్టును ఓడించింది.

కేరళ జట్టు మూడు గోల్సు చేయగా మద్రాసు జట్టు ఒక గోలు చేసింది.

రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

డిసెంబర్ 10 నుంచి 15 వరకు జగ్గయ్యపేటలో

గుడివాడ నవంబర్ 16— ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ ఎ. రామమోహన్‌రావు ఇలా తెలియజేశారు :

"16 వ ఆంధ్ర బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు పురుషులకు, పిల్లలకు, స్త్రీలకు డిసెంబరు 10 నుంచి 15 వరకు జగ్గయ్యపేటలో జరుగుతాయి.

"పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను ఈ నెల 25 నాటికిగాని లేక అంతకు ముందుగాగాని శ్రీ డి. దుర్గాప్రసాద్, టోర్నమెంట్స్ సెక్రటరీ, ఎస్. ఆర్. ఆర్. సోషల్ క్లబ్, జగ్గయ్యపేటకు చేరునట్టు పంపవలెను.

కార్మిక నాయకుల నిరశనదీక్ష

20 న హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 17— పప్పులు ఇతర నూనెధరలను తగ్గిస్తూ 1967 నాటి ధరలకు బియ్యంపై చట్టబద్ధమైన రేషనింగ్ విధించాలని కోరుతూ ఈ నెల 19, 20, 21 తేదీలలో నగరంలోని 30 కార్మిక సంఘాల నాయకులు సెక్రటేరియెట్ ఎదుటగా నిరశన వ్రతం జరుపుతారు.

నగర కార్మిక సంఘం కౌన్సిల్ శ్రీ అమోలక్‌రామ్ అధ్యక్షతలో నిన్న జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం గైకొనబడింది.

ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించేందుకు ఈ కౌన్సిల్ నిర్ణయించింది.

మధ్యంతరం ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

శ్రీ నిజలింగప్ప వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 17— బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో జరగనున్న మధ్యంతరం ఎన్నికలకు రాష్ట్ర అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించినన విధానాన్ని గురించి నిర్ణయించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు కొద్దిరోజులలో సమావేశం కానున్నది.

బెంగుళూరు నుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు తిరిగివచ్చిన శ్రీ నిజలింగప్ప పత్రికల వారితో మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయం తెలుసుకొన్న తర్వాత తేదీని నిర్ణయించగలనని అన్నారు.

ప్రెస్ కార్మికసంఘ సమావేశం

హైదరాబాద్, నవంబరు 17— ఐ. ఎన్. టి. యు సికి అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ కార్మికుల సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 20 వ తేదీ సాయంత్రం అరింటికి ఇక్కడ సుల్తాన్ బజార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగుతుంది.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. ఎ. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఏర్పాటు సమస్య

హోం శాఖ సేట్ మంత్రి శ్రీ శుక్లా వివరణ

న్యూఢిల్లీ నవంబర్ 17— ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఏర్పాటు సమస్యను తరగబోడాలని ప్రభుత్వం తలపడంలేదని హోం శాఖ సేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా మొన్న లోకసభలో వ్రాతమూలకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో ఇటీవల జరిగిన అల్లర్లు, విదర్భ రాష్ట్రం కావాలనే కోర్కె ప్రత్యక్ష ఫలితమేనని కూడా ఆయన తెలియజేశారు.

45 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన విజ్ఞప్తి పత్రం లోకసభ సభ్యుని ద్వారా ప్రభుత్వానికి అందింది. రిపరెండం ద్వారా విదర్భ ప్రజల కోర్కెలను తెలుసుకోవాలని అందులో కోరారని ఆయన చెప్పారు.

విదర్భ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలా, లేక మహారాష్ట్రలో భాగంగా ఉంచాలా అనే సమస్య గతంలో పరిశీలించబడిందని, అప్పుడు ఆ సమస్య పరిష్కరించబడిందని చెప్పారు.

"ప్రాంతీయ సైనిక దళంలో చేరండి"

హైదరాబాద్ సభలో మంత్రి శ్రీ వి. బి. రాజు ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 16— ప్రాంతీయ సైనిక దళం 19వ వార్షికోత్సవం సందర్భంగా విన్న ఇక్కడ జరిగిన ఒక ఉత్సవంలో ప్రాంతీయ సైనిక సభ్యులు సమర్పించిన సైనిక వందనాన్ని రాష్ట్ర రెవిన్యూ, విమాన సదయి మంత్రి శ్రీ వి. బి. రాజు స్వీకరించారు.

ప్రాంతీయ సైనికదళంలో పీలుగాతమ చేరడానికి ఉద్యోగులకు సౌకర్యాలను సమకూర్చవలసిందిగా పారిశ్రామికవేత్తలకు ఈ సందర్భంగా మంత్రి శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ సైనిక దళం సమకూర్చిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకొనవలసిందిగా రాష్ట్ర ప్రజలకు ఆయన ఉద్బోధించారు.

తంజావూరు జిల్లాలో ధాన్య సేకరణ

నిలుపుదల

బియ్యం మిల్లు యజమానుల చర్య

మద్రాసు, నవంబర్ 17— మద్రాసు రాష్ట్రంలో ధాన్యాగారం అని చెప్పుదగే తంజావూరు జిల్లాలో ధాన్య సేకరణ, ధాన్యం మరపట్టే కార్యక్రమాలు మొన్నటి నుంచి నిలిచిపోయాయి. తమ కోర్కెలు అంగీకరించే వరకు అన్ని కార్యక్రమాలను నిలుపుదల చేసేందుకు జిల్లా బియ్యం మిల్లుల యజమానులు, ధాన్యం వ్యాపారస్తుల సంఘం నిర్ణయించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

జిల్లాలో 30 బియ్యం మిల్లులు. ఏడు వందలమంది ధాన్యసేకరణ ఏజెంట్లు వున్నారు.

ఇందుమూలంగా మద్రాసు నగరానికి బియ్యం సరఫరా బాగా దెబ్బతినవచ్చునని భయపడుతున్నారు, సివిల్ సప్లయిస్ కమిషనర్ నేడు ఆ జిల్లాకు వెళ్ళారు.

జానపద సంగీత పరికరాల ప్రదర్శన

ఢిల్లీలో కేంద్ర విద్యామంత్రి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 17— భారతీయ జానపద, కొండజాతులకు చెందిన సంగీత వాయిద్య పరికరాల ప్రదర్శనకు కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మొన్న ఇక్కడ రవీంద్రభవన్‌లో ప్రారంభోత్సవం చేశారు.

సంగీత, నాటక అకాడమీవారు ఈప్రదర్శనను ఏర్పాటు చేశారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి సేకరించిన సుమారు పదిహేనువందల రకాల పరికరాలు ప్రదర్శనలో ఉన్నాయి.

శాశ్వత మ్యూజియం ఏర్పాటు చేయాలన్న అకాడమీ లక్ష్యానికి ప్రస్తుత ప్రదర్శనం కీలకంగా ఉంటుంది.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు

55 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయం

విజయవాడ, నవంబర్ 17— ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు కృష్ణాజిల్లా నేషనల్ టీచర్స్ యూనియన్ ద్వారా తెలియవచ్చింది.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును కనీసం 58 సంవత్సరాలుగా నిర్ణయించక పోవడం ఉపాధ్యాయులను నిరుత్సాహపరచడం ఉపాధ్యాయులకు అశాభావం కలిగించింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వ పునర్నిర్మాణసమస్య

పదవులకు రాజీనామా చేసిన మాజీ కాంగ్రెసు వాదుల వైఖరి

భోపాల్, నవంబర్ 17—

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గం కాంగ్రెస్ నుంచి చీలిపోయినవారిని తొలగించడానికి గాని, పోర్టుఫోలియోలు మార్చడానికి గాని ప్రయత్నించిన పక్షంలో రేపు జరగబోయే సమావేశంలో తీవ్ర వ్యతిరేకత తప్పదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రభుత్వంలో వున్న యునైటెడ్ ఫ్రంట్‌లోని కాంగ్రెసు పార్టీనుంచి మారినవారు 66 మందిని ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ సమావేశపరుస్తున్నారు. మంత్రివర్గంలోని 20 మంది పార్టీ మారిన వారి రాజీనామాలను ఆమోదించిన తరువాత ఈ సమావేశం ఏర్పాటు చేశారు. రాజీనామా చేసినవారందరు కూడా తమలో ఏ ఒక్కరిని మంత్రివర్గం నుంచి తొలగించరాదని ఏక కంఠంతో కోరుతున్నట్టు తెలుస్తున్నది.

పోర్టుఫోలియోల మార్పు జరగవలసి వచ్చినపక్షంలో ఒక్క తమ వర్గంవారికి మొత్తం మంత్రివర్గాన్ని మార్చవలసి వుంటుందని వారు కోరుతున్నారు.

రాజీనామా చేసిన మంత్రుల తరపు ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, తమలో కొందరిపై అవినీతి ఆరోపణలు చేసినదానికి ప్రతిగా తాము కూడా ఆ దళంలోని తక్కిన వారలపై అటువంటి ఆరోపణలే అయారుచేసి, కమిషన్ ద్వారా న్యాయవిచారణ కోరగలమని తెలియజేశారు.

కాంగ్రెసుపార్టీ నుంచి మారిన కొందరిని మంత్రివర్గం నుంచి తొలగిస్తానని ముఖ్యమంత్రి జనసంఘ్ పార్టీకి మాట ఇచ్చివున్న పక్షంలో తాము ముఖ్యమంత్రినే ప్రశ్నించగలమని ఆయన వెల్లడించారు.

రాజీనామా చేస్తున్న మంత్రులకుకాంగ్రెస్ డిక్టేటర్స్ రిపోర్టు పూర్తిగా వున్నదాన్ని విషయం ఇంకా తెలియడంలేదు.

గత ఒకటిన్నర సంవత్సరాల నుంచి సంయుక్త విధాయక్‌దళ్ పనిచేస్తున్న తీరును రేపటి సమావేశంలో సమీక్షిస్తారు.

రాజీనామా చేసిన మంత్రులు తమలో తాము చర్చలు జరుపుతున్నారని తెలుస్తున్నది. తమ కార్యక్రమాలను గురించి వారు చర్చిస్తున్నారట.

ముఖ్యమంత్రి కూడా పెక్కుమందితో కలుసుకొని చర్చలు జరిపినట్టు, కొందరు జనసంఘ్ నాయకులను కూడా ఆయన కలుసుకొన్నట్టు తెలియవచ్చింది.

రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ డి. పి. మిశ్రా దళ్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి రాష్ట్ర వ్యాప్త సత్యాగ్రహం ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

మంత్రివర్గ పునర్నిర్మాణంలో ముఖ్యమంత్రికి స్వేచ్ఛ

ఇచ్చినట్టు రాజమాత విజయరాజే సింధియా వెల్లడి

ఇందోర్, నవంబరు 17 — కాంగ్రెసు నుంచి మారినవారికి సంబంధించినంత వరకు మంత్రివర్గ పునర్నిర్మాణం విషయంలో తాను ముఖ్యమంత్రికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్టు సంయుక్త విధాయక్ దళ్ శ్రీమతి విజయరాజేసింధియా వెల్లడించారు.

సంయుక్త విధాయక్ దళ్‌లోని వివిధ వర్గాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనే ఉద్దేశంగాని, హక్కుగాని తనకు లేదని ఆమె తెలియజేశారు.

మంత్రివర్గ పునర్నిర్మాణానికి సంబంధించిన "మంచి చెడుంన్నీ ముఖ్యమంత్రివే" అని ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం

శ్రీ డి. పి. మిశ్రా ప్రకటన

భోపాల్, నవంబర్ 17— మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం "దుష్పరిపాలన" వల్ల ప్రజా వ్యతిరేకత వచ్చేవరకు వేచిచూడాలని, తాము ఇంతవరకు దానిని పడగొట్టడానికి ప్రయత్నాలుసాగించడలేదని రెజిస్టర్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా వెల్లడించారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ తలపెట్టిన రాష్ట్ర వ్యాపిత ఆందోళనను గురించి ప్రస్తావించి శ్రీ మిశ్రా, కేంద్రం రాష్ట్రపతి పాలనను విధించినపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయజాలదని పేర్కొన్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆయన ప్రజాసంక్షేమానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కూలద్రోసే హక్కు తమకున్నదన్న పనయాన్ని ప్రజలకు చాటి చెప్పాలని కాంగ్రెస్ నిర్ణయించినట్టు చెప్పారు.

మంత్రి వర్గానికి వ్యతిరేకంగా తనవద్ద 50 ఆరోపణ లున్నాయని మరొక వంద ఆరోపణలు సిద్ధంచేస్తున్నానని శ్రీ మిశ్రా తెలియజేశారు.

మరణ శిక్షల తగ్గింపు

గాంధీజీ శతజయంతి సందర్భంగా కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ నవంబర్ 17— ఈ ఏడాది నవంబర్ 12వ తేదీవరకు విధించిన మరణ శిక్షలన్నిటిని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ తగ్గిస్తారు.

ఈ మేరకు కేంద్ర మంత్రివర్గం 12 వ తేదీన రాష్ట్రపతికి సూచించినట్టు హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ నెదిక్కడ గవర్నర్ల సమావేశంలో వెల్లడించారు.

గాంధీజీ శతజయంత్యుత్సవాలకు సంబంధించిన కార్యక్రమాన్ని గురించి ఈ సమావేశం చర్చించింది.

గ్రామాలకు మంచినీటి సరఫరా హరిజన సంక్షేమం, జాతీయ సమైక్యాన్ని గురించి కూడా వీరు చర్చించారు.

లోకసభలో 16 అనధికార బిల్లుల ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 17— ప్రధాని, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగువ సభల నుంచి ఎన్నికైన సభ్యులు వుండాలని కోరుతూ ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ కాపేశ్వర్‌సింగ్ మొన్నలోకసభలో అనధికారబిల్లు ప్రతిపాదించారు.

ఓటర్ల వయఃపరిమితిని 21 నుంచి 18 ఏళ్ళకు తగ్గించాలని కూడా ఈ బిల్లులో శ్రీ సింగ్ కోరారు.

ఇంకా ఈ కింది అనధికార బిల్లులను సభ్యులు ప్రతిపాదించారు.

1. గుర్తింపబడిన రాజకీయ పక్షాల వార్షిక అకౌంట్లను ప్రచురించడం, 2. జనరేటింగ్ ఎలెక్ట్రిసిటీకి ఒకసంస్థ ఏర్పాటు. 3 పార్లమెంటుకు అత్యంతాధునికమైన గ్రంథాలయం నిర్మాణం. 4. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ.

ఇండియాలో విదే